Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక








సంపుటి : 26 | సంచిక : 219 | హైదరాబాద్ | గురువారం 02 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR


# నేను రెడీ.. మీరు రెడీనా?

## సమయం, తేదీ, స్థలం, టాపిక్ డిసైడ్ చేస్తే చర్చకు సిద్ధం

సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్

మీరు చెప్పే లెక్కలన్నీ తప్పు అని నిరూపించకుంటే శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా

అప్పులు, చెల్లింపుల లెక్కలన్నీ అబద్ధాలే..

కాగ్, ఆర్‌బీఐ చెప్పేదానికి సీఎం, డిప్యూటీ సీఎం చెప్పే వాటికి పొంతన లేదు

రాష్ట్రాధినేతగా ఉంటూ రాష్ట్రాన్ని కించపర్చేలా మాట్లాడటం మొదటిసారి చూస్తున్నా

రేవంత్ మానసిక స్థితి బాగా లేదేమో..

సీఎంకు దమ్ముంటే మద్య నిషేధం విధించాలని డిమాండ్



హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నానని, పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతి సవాల్ చేశారు. అప్పులు, పాలనా వైఫల్యాలు, రైతుల దుస్థితి, వ్యవసాయ సంక్షోభం, ఆర్థిక పరిస్థితి దేనిపైనైనా సరే చర్చకు వరంగల్ చౌరస్తానా? అశోక్‌నగర్ చౌరస్తానా? అసెంబ్లీ, ప్రెస్‌క్లబ్, కొత్తగా రూ.200 కోట్లతో కట్టుకున్న సీఎం ఇంద్రభవనంలో అయినా చర్చకు సిద్ధమని అందుకు తేదీ, సమయం, ప్రాంతం సీఎం చెప్పాలని ఏ టాపిక్ అయినా సరే చర్చకు సిద్ధమని, ప్రభుత్వం వైఫల్యాలను గణాంకాలతో నిరూపించకపోతే శాశ్వతంగా రాజకీయాల నుంచి విరమించుకుంటానన్నారు. బుధవారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, వివేకానంద

- మిగతా 2వ పేజీలో



## డిజిటల్ ఇండియాతో భారత్‌కు కొత్త గుర్తింపు

### ప్రధాని మోదీ వ్యాఖ్య

న్యూఢిల్లీ: డిజిటల్ ఇండియా కార్యక్రమం భారతదేశానికి అంతర్జాతీయంగా కొత్త గుర్తింపు తీసుకొచ్చిందని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. పరిపాలనకు కొత్త నిర్వచనాన్నిచ్చిన ఈ కార్యక్రమం పౌరుల సాధికారతకు ఉపయోగపడిందని, జీవితపు ప్రతి పార్శ్వ?వన్నీ తాకుతూ సమగ్రాభివృద్ధిని వేగవంతం చేసిందని అన్నారు. డిజిటల్ ఇండియా కార్యక్రమానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ప్రధాని ఎక్స్‌లో ఒక పోస్టు చేస్తూ... డిజిటల్ చెల్లింపులు మొదలుకొని ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ వరకూ అంతకంతకూ విస్తరిస్తున్న

- మిగతా 2వ పేజీలో



## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్.. 19కేజీల సిలిండర్‌పై 183 డౌన్

హోటళ్లు, రెస్టారెంట్‌ల యాజమాన్యాలకు ఉపశమనం

సవరించిన రేట్లు తక్షణం అమల్లోకి

'డొమెస్టిక్'ధరలో నో చేంజ్

న్యూఢిల్లీ, జూలై 1: కమర్షియల్ గ్యాస్ ధర భారీగా తగ్గింది. 19 కిలోల సిలిండర్‌పై రూ.183 మేర తగ్గిస్తూ కేంద్ర బుధవారం పెట్రోలియం మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఈ నిర్ణయంతో హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు, చిన్న వ్యాపారులకు ఉపశమనం లభించింది. సవరించిన ధరలు బుధవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ ఏడాది వాణిజ్య సిలిండర్ ధర తగ్గడం ఇదే మొదటిసారి. ఇరాన్-- యుద్ధ ఉద్రిక్తతలు, పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ

- మిగతా 2వ పేజీలో



## కాంగ్రెస్ హయాంలో కుంభకోణాల ఖని

సింగరేణి పరిరక్షణ సదస్సులో మాజీమంత్రి హరీశ్‌రావు ధ్వజం

మంచిర్యాలలో 2గంటలకుపైగా పవర్‌పాయింట్ ప్రజెంటేషన్


మంచిర్యాల/రామకృష్ణాపూర్: రెండేళ్ల కాంగ్రెస్ హయాంలో సింగరేణిని కుంభకోణాల ఖనిగా మార్చారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ తన్నీరు హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బుధవారం మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి పరిధి ఎంఎన్ఆర్ గార్డెన్‌లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సింగరేణి పరిరక్షణ సదస్సుకు హరీశ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై రెండు గంటలపాటు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కాంగ్రెస్ వచ్చాక ఓబీ టెండర్లలో సైట్ విజిట్ విధానంతో గతంలో మైనస్‌లో వెళ్లే కాంట్రాక్టులు 13 శాతం అధికంతో సీఎం బామ్మర్ది

- మిగతా 2వ పేజీలో

## ఏఐతో ట్రాఫిక్ సిగ్నళ్లు నిర్వహణ

హైదరాబాద్‌లో పైలట్ ప్రాజెక్టు అమలు.. సీఎం సమక్షంలో అనలాగ్ ఏఐ, మేఘా ఇంజనీరింగ్ ఎంఓయూ

హైదరాబాద్: దేశంలోనే తొలిసారిగా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజనీరింగ్, దుబాయ్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే అనలాగ్ ఏఐ వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ ద్వారా ట్రాఫిక్ నిర్వహణ చేపట్టేందుకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకున్నాయి. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో అనలాగ్ ఏఐ వ్యవస్థాపకుడు, సీఈఓ అలెక్స్ కిప్‌మాన్, మేఘా ఇంజనీరింగ్ ఎండీ పి.కృష్ణారెడ్డి పాల్గొన్నారు. భాగ్యనగరంలో ట్రాఫిక్ సిగ్నళ్లను ఏఐ సాంకేతికతతో అనుసంధానించాలని సీఎం



- మిగతా 2వ పేజీలో

# సీఎంకు అభద్రతా భావం



## నితిన్ నబిన్ పర్యటనతో కాంగ్రెస్ గుండెల్లో రైళ్లు

కాంగ్రెస్ అవినీతి, ఆర్ఆర్ ట్యాక్స్‌పై ప్రశ్నించడంతోనే భయం

రాబోయే రోజుల్లో మోదీ సభలను చూస్తే కాంగ్రెస్ పరిస్థితి ఏంటో!

మోదీ అభివృద్ధిపై, కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చకు సిద్ధమే

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుంది

మీడియా చిట్‌చాట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు

హైదరాబాద్, జూలై 1 : బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ మూడు రోజుల రాష్ట్ర పర్యటన విజయవంతం కావడం చూసి అధికార కాంగ్రె స్ పార్టీలో, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో అభద్రతాభావం మొదలైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రాంచందర్‌రావు విమర్శించారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి పర్యటనకు తెలంగాణ ప్రజల నుంచి, పార్టీ శ్రేణుల నుంచి లభించిన అపూర్వ స్వాగ తం, ఆశీర్వాదాలు చూసి సీఎం ఫ్యూజ్‌లు ఎగిరిపోయాయని ఆయన ఎద్దేవా చేశా రు. గతంలో పశ్చిమ బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని సైతం ఎన్నికల వ్యూహంతో ఓడించిన ఘనత కలిగిన నితిన్ నబిన్‌పై.. రేవంత్ రెడ్డి అహంకారంతో, రాజకీయ దురహంకారంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మమ తా బెనర్జీ బలహీనమైన ముఖ్యమంత్రి కాబట్టే ఓడిపోయిందని, తాను మమతా బెనర్జీ కాదని, తనను ఓడించడం ఎవరిత రం కాదంటూ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్య లు ఆయనలోని అభద్రతాభావాన్ని, భయాన్ని స్పష్టం చేస్తున్నాయని అన్నారు. 'నితిన్ నబిన్ నన్ను తీసేయలేదని రేవంత్ మాట్లాడాడు.. వాస్తవానికి ఆయన వచ్చిం దే ప్రజల సపోర్ట్‌తో రేవంత్‌ను తీసేయడానికే' అని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బఘేల్ సర్కార్ పడిపోయినట్టే.. రేవంత్ సర్కార్ కూడా పడిపోతుందన్నారు. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు. నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనపై కాంగ్రెస్ రెండేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధమేనని పీసీసీ మహేశ్ కుమార్‌గౌడ్‌కు

- మిగతా 2వ పేజీలో



## వడివడిగా రైతుభరోసా

రైతుల ఖాతాల్లో నిధులు .. 2 రోజుల్లో మూడెకరాల వరకు నగదు బదిలీ

9రోజుల్లో పూర్తిచేసేలా ప్రభుత్వం ప్రణాళిక

ఇప్పటివరకు ఖాతాల్లో 4,072 కోట్లు

సాగుకు పెట్టుబడి సమయంలోనే సాయం

హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

-2లో



## సాహో.. విజయ్

సూపర్‌స్టార్ నుంచి సీఎంగా 'దళపతి'

తమిళనాడులో సంస్కరణల పర్వం

రాష్ట్ర రాజకీయాలను షేక్ చేస్తున్న టీవీకే

కఠిన నిర్ణయాలు, దూకుడుగా ఫైళ్ల క్లియరెన్స్

పారదర్శకత, పాలనకు ప్రాధాన్యం

చెన్నై, జూలై 1: తమిళనాడు ముఖ్యమంత్రిగా జోసెఫ్ విజయ్ తనదైన దూకుడు, పారదర్శక పాలనతో కొత్త శకానికి నాంది పలికారు. ఆరు దశాబ్దాల ద్రావిడ పార్టీల ఏకఛత్రాధిపత్యానికి బ్రేక్ వేసి, కోటలను బద్దలు కొట్టిన సరికొత్త నాయకుడు 'దళపతి' విజయ్.. వెండితెరపైనే కాదు, వాస్తవ రాజకీయాల్లోనూ సరికొత్త ట్రెండ్ సృష్టిస్తున్నారు. అవినీతి రహిత, సంక్షేమం,

- మిగతా 2వ పేజీలో

## డిజిటల్ ఇండియాతో భారత్‌కు కొత్త గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)



డిజిటల్ మౌలిక సదుపాయాలతో పౌరుల జీవితం మరింత సుఖమయమైందని అన్నారు. "డిజిటల్ ఇండియా ఆవిష్కరణలు భారత్‌లోని అన్ని ప్రాంతాలకు, ముఖ్యంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకూ విస్తరించింది"అని ఆయన అన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు, స్టార్టప్ కంపెనీలు ఇన్నొవేటర్లు డిజిటల్ మౌలిక సదుపాయాల సాయంతో ప్రపంచ సమస్యలకు వినూత్న పరిష్కారాలు ఆవిష్కరిస్తున్నారని చెప్పారు. డిజిటల్ ఇండియా కార్యక్రమం విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, వాణిజ్యం, ప్రజాసేవలను బలోపేతం చేసిందని, పాలనను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా మార్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లోనూ దేశం వేగంగా పురోగమిస్తోందన్నారు. "డిజిటల్ ఇండియా కూడా వృద్ధి, అవకాశాలకు కొత్త మార్గాలను తెరుస్తుంది. ప్రతి పౌరుడిని శక్తిమంతులను చేసే, సుస్థిరాభివృద్ధికి ప్రోత్సాహమిచ్చే మానవాళి సేవకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడేలా చేసే భవిష్యత్తును సృష్టించేందుకు మా ప్రయత్నాలు కొనసాగుతాయి"అని అన్నారు. అభివృద్ధి చెందిన, స్వయం సమృద్ధ భారత్‌కు డిజిటల్ ఇండియా బలమైన పునాది అని, పేదలు, వెనుకబడిన వర్గాలను శక్తివంతం చేయడంలో, పౌరుల జీవితాలను సులభతరం చేయడంలో కీలక పాత్ర పోషించిందని మోదీ చెప్పారు. "ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్‌ల విస్తరణ నుంచి డిజిటల్ లావాదేవీల వరకు, ఈ కార్యక్రమం సాధించిన అపూర్వ విజయాలు ప్రపంచ దృష్టిని భారత్‌పై నిలిపాయి"అని ఆయన అన్నారు. "వందకోట్లకు పైబడ్డ ప్రజలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరిస్తే, దాని ప్రభావం విప్లవాత్మకమైన మార్పులకు నాందీగా ఉంటుంది"అని వ్యాఖ్యానించారు.

## ఏఐతో ట్రాఫిక్ సిగ్నళ్లు నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సూచించారు. ట్రాఫిక్ రద్దీకి, వాతావరణ మార్పులకు అనుగుణంగా సిగ్నళ్లు పనిచేసే విధానాన్ని తీసుకురావాలని కోరారు. భవిష్యత్తు తరాలకు అవసరమైన మేధోపరమైన మౌలిక సదుపాయాలు,ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి అనలాగ్ ఏఐ, మేఘా ఇంజనీరింగ్ భాగస్వామ్యంలో చేస్తున్న ప్రయత్నాలను ఈ సమావేశంలో కృష్ణారెడ్డి, కిప్‌మాన్ సీఎంకు వివరించారు. ట్రాఫిక్ రద్దీని గుర్తించి తదనుగుణంగా నియంత్రణకు చర్యలు తీసుకోవడం, నీటి లీకేజీని గుర్తించి పైపులైన్ల మరమ్మతుల నిర్వహణకు ముందస్తు సూచనలు చేయడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వాడకం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలకు దారి ఇవ్వడం వంటి కాగ్నిటివ్ సిటీ సదుపాయాల అభివృద్ధికి ఉన్న అవకాశాలను అనలాగ్ ఐఏ సీఈఓ కిప్‌మాన్ రేవంత్‌రెడ్డికి వివరించారు. నగర సమస్యల సత్వర పరిష్కారానికి దోహదపడే సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై చర్చించారు. నగరంలో అడ్వాన్స్‌డ్ ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫార్మ్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. సెన్సార్లు, రొబోటిక్స్ వంటి ఫిజికల్ ఇంటలిజెన్స్ టెక్నాలజీ పరికరాల వినియోగంతో సురక్షితమైన, సమర్థవంతమైన, వేగంగా స్పందించే నగర రవాణా వ్యవస్థను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న పట్టణాల అవసరాలకు తగ్గట్లు ప్రభుత్వాల పనితీరు సామర్థ్యం పెంపు, పౌర సేవల మెరుగుదల, డేటా ఆధారిత మౌలిక సదుపాయాల ప్రణాళిక తయారీకి అభివృద్ధి చెందుతున్న సాంకేతికత ఎలా దోహదపడుతుందో ఇరు సంస్థల ప్రతినిధులు సీఎంకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఎం.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్‌జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈఓ బి.అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హయాంలో కుంభకోణాల ఖని

(మొదటి పేజీ తరువాయి)

సృజన్‌రెడ్డి శోధ కన్స్ట్రక్షన్‌కు కాంట్రాక్టు దక్కిందన్నారు. నైనీ బ్లాక్ టెండర్‌ను రద్దు చేసిన డిప్యూటీ సీఎం, వీటిని ఎందుకు రద్దు చేయరని ప్రశ్నించారు.

**'నిజం కాకపోతే రాజీనామా'**

ఆరు నెలలుగా ఇవన్నీ అడుగుతున్నా డిప్యూటీ సీఎం, సీఎం నోరు విప్పడం లేదని హరీశ్‌రావు దుయ్యబట్టారు. తాను చెప్పేవి నిజం కాకపోతే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. సౌర విద్యుత్‌కు ఎన్టీపీసీ, హెచ్‌సీఎల్ ఒక మెగావాట్‌కు రూ.3 కోట్లు వెచ్చిస్తుంటే, సింగరేణి మాత్రం 67 మెగావాట్లలో ఒక మెగావాట్‌కు రూ.7 కోట్ల చొప్పున, మరో 107 మెగావాట్లలో రూ.5 కోట్ల చొప్పున అదనంగా రూ.500 కోట్లు కమీషన్ల కోసం చెల్లించారని విమర్శించారు. జైపూర్ పవర్ ప్లాంట్‌కు కేబినెట్ ఆమోదం, డీపీఆర్ లేకున్నా టెండర్లు పిలిచి అడ్వాన్సులకు కమీషన్ల కోసం పవర్ మేక్ సంస్థకు సుమారు రూ.1500 కోట్లు ఖర్చు చేశారన్నారు.

**లేని బొగ్గు ఉన్నట్టు చూపిస్తూ..**

కంపెనీ 40 లక్షల టన్నుల బొగ్గుపై ఆదాయ పన్ను, డివిడెంట్లు, సీఎస్సార్, డీఎంఎఫ్‌టీ, కోల్ సెస్సుల కింద రూ.1600 కోట్లు కట్టారని హరీశ్‌రావు మండిపడ్డారు. అడ్రియాల్ లాంగ్ వాల్ ప్రాజెక్టులో బొగ్గు ఉత్పత్తి లేకున్నా, 1.81లక్షల టన్నులు, మందమర్రిలో 5.68లక్షల మెట్రిక్ బొగ్గు ఉన్నట్లు, శ్రీరాంపూర్‌లో 4.64లక్షల టన్నులు ఉన్నట్లు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని అన్నారు. సదస్సు కంటే ముందు హరీశ్‌రావు శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం ఎదుట సింగరేణి కోల్‌మైన్ ఆఫీసర్స్ పీఆచ్చి, పీఆర్పీ అమలుపై చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సదస్సుకు టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడు కొప్పుల ఈశ్వర్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దివాకర్‌రావు, దుర్గం చిన్నయ్య, కోనేరు కోనప్ప, పుట్ట మధు తదితరులు హాజరయ్యారు.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర తగ్గింపు

(మొదటి పేజీ తరువాయి)

ఎల్పీజీ సరఫరా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో గత కొన్ని నెలలుగా కమర్షియల్ గ్యాస్ ధరలు వరుసగా పెరిగాయి. తాజాగా పరిస్థితులు కొంత మెరుగుపడ్డాయి. దేశీయ ఉత్పత్తి మెరుగుపడటం, దిగుమతి ఎల్పీజీ కార్గోల రాక ప్రారంభం కావడంతో సరఫరా పరిస్థితులు స్థిరపడుతున్నాయి. దీంతో గ్యాస్ ధరలను తగ్గిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

**సామాన్యుడికి నిరాశే..**

ధర తగ్గింపు కేవలం కమర్షియల్ గ్యాస్ వినియోగానికి మాత్రమే వర్తిస్తుంది. గృహ వినియోగం కోసం ఉపయోగించే 14.2 కేజీల సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ప్రస్తుతం దేశీయ ఎల్పీజీ ఉత్పత్తిని రోజుకు 40,000 టన్నుల కంటే ఎక్కువగా నిలబెట్టేలా చర్యలు కొనసాగుతున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

**ప్రధాన నగరాల్లో రేట్లు ఇలా..**

ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 183.50 తగ్గి రూ. 2,930 కి చేరింది. హైదరాబాద్‌లో రూ. 176 తగ్గడంతో కొత్త ధర రూ. 3,191గా ఉంది. ముంబైలో రూ. 2,885.50, బెంగళూరులో రూ. 3,021, కోల్‌కతాలో రూ. 3,081.50కి సిలిండర్ లభిస్తోంది. కమర్షియల్ గ్యాస్ ధరలు విపరీతంగా పెరగడంతో హోటళ్ల నిర్వహణ ఖర్చులు భారంగా మారాయి. ఇప్పుడు రూ.180 వరకు తగ్గడం వల్ల ఇన్‌పుట్ కాస్ట్ కొంత కలిసి వస్తుందని హోటళ్లు, రెస్టారెంట్‌ల నిర్వాహకులు అభిప్రాయపడుతున్నారు.

# నేను రెడీ.. మీరు రెడీనా?

(మొదటి పేజీ తరువాయి)

తదితరులతో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి నల్లగొండ సభ, శిల్పకళావేదిక సభలో బీఆర్ఎస్, కేసీఆర్‌ను విమర్శించడంపై కేటీఆర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అప్పులకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పే సంఖ్యలో తేడాలున్నాయని, వీరిద్దరూ చెప్పే దానికి పార్లమెంట్‌లో వీరి చీకటి మిత్రుడు రఘునందన్‌రావు అడిగిన ప్రశ్నకు కేంద్రం కాగ్, ఆర్‌బీఐ నుంచి తీసుకొని ఇచ్చిన లెక్కలకు చాలా తేడాలున్నాయన్నారు. 2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే నాటికి ఉన్న అప్పులు రూ.72 వేల కోట్లు అయితే.. తాము దిగిపోయేనాటికి ఉన్న అప్పులు మొత్తం రూ.3.5 లక్షల కోట్లు అని, తమ పదేళ్ల కాలంలో చేసిన అప్పులు రూ.2.78 లక్షల కోట్లు అని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ పదేళ్లలో రైతులకు రూ.1.75 లక్షల కోట్లు వ్యయం చేశారంటే.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రూ.1.56 లక్షల కోట్లు వ్యయం చేశారంటున్నారని, ఇద్దరి మధ్య ఐదు నిమిషాల వ్యవధిలోనే రూ.20 వేల కోట్ల తేడా చెబితే ఎవరిని నమ్మాలని ప్రశ్నించారు. నెలకు అప్పులు, అసలు కింద ఈ ప్రభుత్వం చెల్లిస్తున్నది రూ.2,500 కోట్లలోపు ఉంటుందని కాగ్ నివేదిక చెబుతుంటే.. వీరు బయట మాత్రం రూ.6,000 కోట్లు చెల్లిస్తున్నారని అన్ని అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు.

**సీఎం కుటుంబం, మంత్రుల దోపిడీతోనే...**

సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులు, మంత్రులు, కాంగ్రెస్ నేతల దోపీడి వల్లనే తెలంగాణ దివాలా తీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి భావదారి?రద్యంతో మాట్లాడుతూ రాష్ట్రంపై విషం చిమ్ముతున్నారని విమర్శించారు. దివాలా, ఎయిడ్స్ రోగి, కేన్సర్ పేషెంట్ అంటూ తాను పాలించే రాష్ట్రం గురించి ఏ ముఖ్యమంత్రి ఇంత నీచంగా మాట్లాడరన్నారు. ఢిల్లీకి పోతే ఇజ్జత్ లేదు అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి, మరి 72 సార్లు ఎందుకు ఢిల్లీకి వెళ్లాడో చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి మాటలు చూస్తుంటే ఆయన మానసిక స్థితి సరిగ్గా లేదని, ఆయనకు మానసిక జబ్బు ఉందేమో అన్న అనుమానం వస్తుందని కేటీఆర్ అన్నారు.

**రైతాంగం తీవ్ర సంక్షోభంలో..**

కాంగ్రెస్ పాలనలో రైతాంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయిందని, అట్లాంటి పరిపాలనకు సంబరాల పేరిట బలవంతపు కార్యక్రమాలు చేస్తున్నారని కేటీఆర్ చెప్పారు. మొన్నటికి మొన్ననే సంపూర్ణంగా రైతుబంధు వేస్తాను..అందరికీ ఇస్తాను అని చెప్పి కేవలం ఒక ఎకరానికి ఇచ్చి, ఒక్కొక్క ఎకరానికి డబ్బులు వేసిన ప్రతిసారి సంబరాలు చేసుకుంటూ ఉత్త మాటలు చెబుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని రైతులు, విద్యార్థులు, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా ఎవరికీ డబ్బులు లేవు కానీ... రాహుల్‌గాంధీకి మాత్రం వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తానంటూ రేవంత్ చెబుతున్న తీరును చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారన్నారు. రేవంత్‌రెడ్డి పాలన మాత్రం పాతాళానికి పడిపోతుందని చెప్పారు. అది రాష్ట్ర ఆదాయం అయినా కావొచ్చు...రియల్ ఎస్టేట్ రంగం కావొచ్చు...చివరకు వాహనాల రిజిస్ట్రేషన్లు జీఎస్టీ వసూలు ఇలా ప్రతి ఒక్క రంగంలో మందగమనం ఉందన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో మిగిలింది మందగమనం, మందు గమనం తప్పించి ఇంకేమీ లేదన్నారు. రేవంత్‌రెడ్డి ఈరోజు రాష్ట్రంలో లిక్కర్ గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుతున్నారన్నారు. నిజంగానే రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో మద్యపానాన్ని నిషేధించాలని, మద్యం అమ్మకాలను నిషేధించాలని కేటీఆర్ సవాలు విసిరారు.

**నాలుక మడత తిప్పిన రేవంత్‌రెడ్డి**

ధాన్యం ప్రతి గింజా కొంటాం..తాము సేకరించిన ధాన్యం కేంద్రం కొనుగోలు చేయకపోతే కేంద్రంపై పోరాడుతాం అన్న సీఎం రేవంత్‌రెడ్డి..ఇప్పుడు కేంద్రం ఎంత కోటా ఇస్తే అంతే కొంటాం అంటూ నాలుక మడత తిప్పారని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ అంగుష్ట మాత్రుడని, ఆయన నోరు మూసీ కంపుకంటే ఘోరం అని వ్యాఖ్యానించారుం. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేబినెట్ సమావేశంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి ఎత్తు గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

**రూ. 4 వేల కోట్ల నుంచి రూ. 18,500 కోట్లకు ఆదాయం పెంచాం**

రాష్ట్రం ఏర్పడే నాటికి తెలంగాణకు వచ్చే నెలసరి ఆదాయం రూ.4 వేల కోట్లు అయితే, తాము దిగిపోయేనాటికి ఆ ఆదాయాన్ని రూ.18,500 కోట్లకు పెంచామని కేటీఆర్ అన్నారు. జీఎస్‌డీపీని రూ.4.5 లక్షల కోట్ల నుంచి రూ.15 లక్షల కోట్లకు చేర్చామని చెప్పారు. ఈ ప్రభుత్వం రైతులకు గడిచిన 30 నెలల్లోనే రూ.1.13 లక్షల కోట్ల బకాయి పడిందన్నారు. రైతుబంధు కింద రూ.30 వేల కోట్లు, కౌలు రైతులకు రూ.22వేల కోట్లు, రుణమాఫీ రూ.29 వేల కోట్లు, ధాన్యానికి బోనస్ రూ.16 వేల కోట్లు, కూలీలకు రూ.15 వేల కోట్లు బకాయిపడ్డారని చెప్పారు.

## వడివడిగా రైతుభరోసా

### రైతుల ఖాతాల్లో నిధులు .. 2 రోజుల్లో మూడెకరాల వరకు నగదు బదిలీ

### హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

హైదరాబాద్, జూలై 1 (ఆంధ్రజ్యోతి): వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతుభరోసా నిధులు వేగంగా రైతుల ఖాతాలకు చేరుతున్నాయి. జూన్ 30న (మంగళవారం) శిల్పకళావేదికలో ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించగా.. అదే రోజు మొదటి విడతగా రెండెకరాల వరకు భూమి కలిగి ఉన్న రైతులకు నిధులు విడుదల చేశారు. ఈ క్యాటగిరీలో 41.37 లక్షల మంది రైతులు ఉండగా.. రూ.2,482 కోట్లు విడుదల చేయడం గమనార్హం. వ్యవసాయ శాఖ ఇచ్చిన డేటా ప్రకారం ఆర్థికశాఖ నగదు బదిలీ చేయగా, బుధవారం ఉదయానికే రైతుల బ్యాంకు ఖాతాలకు నిధులు చేరుకున్నాయి. రైతుల ఫోన్లకు మెసేజ్‌లు కూడా వచ్చాయి. బుధవారం రెండో విడతగా 10.68 లక్షల మంది రైతులకు నగదు బదిలీ చేశారు. మూడెకరాల వరకు భూమి ఉన్న రైతులకు రూ.1,590 కోట్లు విడుదల చేశారు. దీంతో ఇప్పటివరకు 54.96 లక్షల మంది రైతులకు చెందిన 67.87 లక్షల ఎకరాలకు రూ.6 వేల చొప్పున చెల్లింపులు పూర్తయ్యాయి. బుధవారం నాటికి రూ.4,072 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. కాగా, ప్రభుత్వం ఖరీఫ్ రైతుభరోసా చెల్లింపులను 9 రోజుల్లో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. గతేడాది ఖరీఫ్ సీజన్‌లో కూడా తొమ్మిది రోజుల్లోనే రైతుభరోసా చెల్లింపులు పూర్తిచేసింది. ఈసారి కూడా అదే పద్ధతిలో 9 రోజుల్లో పూర్తిచేసేందుకు నిధుల సమీకరణ చేపట్టింది.

## సాహో.. విజయ్

(మొదటి పేజీ తరువాయి)

మహిళా రక్షణ, పారదర్శకతే లక్ష్యంగా పాలనపై తనదైన మార్క్ వేస్తున్నారు. తన పాలనా శైలితో ప్రత్యర్థుల నోళ్లు మూయిస్తున్నారు. రెండేళ్ల క్రితం 2024 ఫిబ్రవరి 2న విజయ్ రాజకీయాల్లోకి వచ్చిన విజయ్.. తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీని స్థాపించారు. ద్రావిడ పార్టీల ఆధిపత్యాన్ని ఆయన సవాల్ చేశారు. 2026 మే 4న వచ్చిన ఎన్నికల ఫలితాల్లో విజయ్ సంచలనం సృష్టించారు. ఆరు దశాబ్దాల ద్రావిడ పార్టీల పాలనకు ముగింపు పలికారు. మే 10న విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు.

**తొలి రోజే సంచలన నిర్ణయాలు**

విజయ్ ముఖ్యమంత్రి కాగానే హామీల అమలుపై దృష్టి సారించారు. ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది గంటల్లోనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకంపై సంతకం చేశారు. దీనివల్ల 2.4 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. జిల్లాల్లో డ్రగ్స్ నిరోధక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశారు. దీనిని ఆయనే స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. మహిళలు, పిల్లల రక్షణ కోసం 'సింగప్పెణ్' (సింహిణి) ప్రత్యేక టాస్క్ ఫోర్స్ను తీసుకొచ్చారు. అధికారం చేపట్టిన 48 గంటల్లోనే విజయ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రార్థనా స్థలాలు, విద్యాసంస్థలు, బస్టాండ్లకు దగ్గరగా ఉన్న 717 టాస్మాక్ మద్యం దుకాణాల ను మూసివేయించారు. 500 మీటర్ల పరిధిలోని వైన్ షాపులను తొలగించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చేశారు. తమిళనాడులోని ప్రభుత్వ రవాణా బస్సులన్నింటినీ ఏసీ బస్సు లుగా మారుస్తామని తాజాగా ప్రకటించారు. విజయ్ పనితీరు సచివాలయంలో ప్రత్యేకంగా నిలుస్తోంది. సంప్రదాయ తెల్లని వేష్టికి బదులు ఆయన సూట్ ధరిస్తున్నారు. ఒక ఆధునిక పాలకుడిగా కనిపిస్తున్నారు. ప్రతిరోజూ ఉదయం సమయానికి కార్యాలయానికి వస్తున్నారు. సోమవారం నుంచి శుక్రవారం వరకు డెస్క్ వద్దే ఏడు గంటలు గడుపుతున్నారు. అధికారుల్లో క్రమశిక్షణ పెంచారు. సొంత ఇంటి నుంచే భోజనం తెచ్చుకుంటున్నారు. రాజకీయ సమావేశాల కంటే ఫైళ్ల క్లియరెన్స్కు ప్రాధాన్యం ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వంతో విజయ్ వ్యూహాత్మక సంబంధాలు కొనసాగిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీని కలిసి తమిళనాడు సమస్యలను వివరించారు. మేకేదాటు ఆనకట్ట, శ్రీలంకలో తమిళ జాలర్ల అరెస్ట్ వంటి అంశాలను ప్రస్తావించారు. నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొన్నారు. 2035 నాటికి తమిళనాడు ఆర్థిక వ్యవస్థను 1.5 ట్రిలియన్ డాలర్లకు చేర్చాలనే ఆయన లక్ష్యాన్ని నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ లాహిరి ప్రశంసించారు.

**ఆలయాల నిధులు సద్వినియోగం**

అవినీతిపై విజయ్ కఠినంగా వ్యవహరిస్తు న్నారు. గత డీఎంకే ప్రభుత్వం కేటాయించిన రూ.245.85 కోట్ల హిందూ మతపరమైన దేవాదాయ శాఖ ప్రాజెక్టులను రద్దు చేశారు. గుడుల నిధులను వాణిజ్య అవసరాలకు కాకుండా ఆలయాల కోసమే ఖర్చు చేయాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యాల కోసం కొత్త పథకాలు తెస్తామన్నారు. అమ్మ క్యాంటీన్లను ఆధునీకరించారు. సహకార బ్యాంకు రుణాల మాఫీ ప్రక్రియను ప్రారంభించారు. పారదర్శక పాలనను అందిస్తూ దూసుకుపోతున్నారు. టీవీకే (సీఎం విజయ్) ప్రభుత్వాన్ని కూల్చేందు కు కుట్రలు చేస్తున్నారన్న ఆరోపణలపై పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురు 15 మంది టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టారని ఆరోపించారు. మాజీ మంత్రి సెంథిల్ బాలాజీ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తం అవుతుండగా, ఇంటెలిజెన్స్ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# సీఎంకు అభద్రతా భావం

(మొదటి పేజీ తరువాయి)

సవాల్ విసిరారు. నితిన్ నబిన్ పిలుపునిచ్చిన 'కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ' నినాదానికి రాష్ట్ర ప్రజలు ఇప్పటికే సిద్ధమయ్యారని, కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని, 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూళ్లను బీజేపీ ఎండగట్టడంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏం మాట్లాడాలో పాలుపోవడం లేదని విమర్శించారు. ధాన్యం కొనుగోలులో, యూరియా సరఫరాలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. డూప్లికేట్, చనిపోయిన వారి ఓట్లను తొలగించడమే సర్ లక్ష్యమన్నారు. బీజేపీలో చేరేందుకు చాలా మంది నాయకులు, ఎమ్మెల్యేలు సైతం క్యూలో ఉన్నారని పేర్కొన్నారు. నితిన్ నబిన్ పర్యటన, రాంచందర్‌రావు రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తవడంపై బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆయన స్పందించారు. గడిచిన కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఏం చేసింది, అలాగే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణకు ఎంత మోసం చేసింది అనే అంశాలపై సెక్రటరేరియట్ వద్ద బహిరంగ చర్చకు తాను సిద్ధమని రాంచందర్‌రావు స్పష్టం చేశారు. దమ్ముంటే సచివాలయం (సెక్రటేరియట్) గేటు ముందు రెండు కుర్చీలు వేసుకుని డెవలప్‌మెంట్‌పై చర్చిద్దామని, వాన పడితే గొడుగులు కూడా తామే తెస్తామని సవాల్ విసిరారు. బీజేపీ నిర్వహించిన సంస్థాగత సమావేశాలకు వచ్చిన అపూర్వ స్పందనను చూసి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని మండిపడ్డారు. హైదరాబాద్ నాంపల్లి గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశానికి 12 వేలకుగాను 11 వేలమందికిపైగా బూత్ అధ్యక్షులు, ఏజెంట్లు, వరంగల్లో 5 వేల మంది, పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవానికి 3 వేల మంది జిల్లా కార్యకర్తలు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్‌కు ఆశించిన దానికంటే ఎక్కువగా 450 మంది ప్రతినిధులు హాజరయ్యారని వివరించారు. ఇవి కేవలం పార్టీ అంతర్గత సంస్థాగత సమావేశాలేనని, వీటికే రేవంత్‌రెడ్డి ఫ్యూజులు ఎగిరిపోతే.. ఇక రేపు రాబోయే రోజుల్లో ప్రధాని మోదీ బహిరంగ సభలు చూస్తే కాంగ్రెస్ నాయకులు ఎక్కడికి పోతారని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కళ్లుండి కూడా బీజేపీ సభల సక్సెస్‌ను చూడలేకపోతున్నారని, కావాలంటే ఆయా మీటింగ్‌ల యూట్యూబ్ లింకులు రేవంత్‌రెడ్డికి పంపుతామని, ప్రశాంతంగా పడుకుని చూసి వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఆధారాలు లేని అపోహాలు పక్కనపెట్టి, చేతనైతే అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణలో ప్రత్యామ్నాయం బీజేపీనే..**

బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీయేనని ప్రజలు భావిస్తున్నారని, రాబోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా తాము పనిచేస్తామన్నారు. తాను బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిందని, తనకు సెలవుల్లేవు.. పార్టీకి సంబంధించి ప్రతీ రోజు ఏదో ఒక కార్యక్రమం నిర్వహించామన్నారు. తాను చాలా సమస్యలపై పోరాడానని, ఎన్నో కార్యక్రమాలు చేశానని, ఇంకా ఎంతో చేయాల్సి ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వెళ్లాను.. ఒక్కో జిల్లాలో 2 లేదా 3 సార్లు పర్యటించానన్నారు. ఆయా ప్రాంతాల్లో రాత్రి నిద్ర కూడా చేశానని చెప్పారు. తెలంగాణలో బీజేపీకి యాక్సెప్టెన్సీ పెరిగిందని పేర్కొన్నారు. తొలిసారిగా ఒక పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ జెన్‌జీలతో కాంక్లేవ్ నిర్వహించారని తెలిపారు. బూత్ అధ్యక్షులతో నితిన్ నబీన్ సమావేశానికి 12 వేలమంది రావాలని భావిస్తే దాదాపు 11 వేలకు పైగా వచ్చారని, వరంగల్‌లో కూడా చాలా మంది వచ్చారన్నారు.

**ఆర్ఆర్ ట్యాక్స్‌పై మాట్లాడినందుకే..**

కాంగ్రెస్ ముక్త్ తెలంగాణ, ఆర్ఆర్ ట్యాక్స్‌పై నితిన్ నబిన్ మాట్లాడినందుకే సీఎం రేవంత్‌రెడ్డి ఫ్రస్టేషన్‌కులోనై...నితిన్ నబిన్ ఎవరు...తాను మమతా బెనర్జీ కాదని లాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. నితిన్ నబీన్ ఒక సామాన్య కార్యకర్త.. పార్టీ కోసం పనిచేసే వ్యక్తి అని, అలాంటిది ఆయన్ను పట్టుకుని ఆయనెవరో.. ఎందుకు వచ్చారో అని మాట్లాడుతావా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రేవంత్, కాంగ్రెస్ పరిస్థితి కూడా బీఆర్ఎస్, కేసీఆర్ గతేనని హెచ్చరించారు. నితిన్ నబీన్ తెలంగాణాకు వస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ యూరియా వ్యవస్థను మేనేజ్ చేయలేకపోతోందని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇదంతా జరుగుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ స్థానిక లీడర్లు ఎరువుల డీలర్లతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్‌ను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. టీమ్ బీజేపీ సపోర్ట్‌తో తెలంగాణలో మరింత ముందుకు వెళ్తామని ఆయన చెప్పారు. నరేగాలో (మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం) ఎంతో అవినీతి జరిగిందని, జవాబు దారీతనం కోసమే వీబీ జీ రామ్ జీని తీసుకొచ్చామన్నారు. రేవంత్‌రెడ్డి.. నటుడు బాబు మోహన్‌లా యాక్ట్ చేయడం మానుకోవాలని, ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. సర్ చేపట్టేది మొత్తం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులే.. వారిని కూడా కాంగ్రెస్ నమ్మడం లేదన్నారు.

**మహేశ్ కుమార్‌గౌడ్‌కే అవగాహన లేదు..**

తెలంగాణపై నితిన్ నబిన్‌కు అవగాహన లేదని మహేష్ కుమార్‌గౌడ్ అంటున్నారు.. వాస్తవానికి మహేష్‌కే నితిన్ గురించి అవగాహన లేదని విమర్శించారు. ఛత్తీస్‌గఢ్‌లో భూపేష్ బఘేల్ సర్కార్ పడిపోయినట్టే.. రేవంత్ సర్కార్ కూడా పడిపోతుందన్నారు. 'అయోధ్యలో స్కామ్.. మనీ స్కామ్ అంటున్నారు. ఎవరో ఒకరు చేసిన తప్పునకు అందరినీ అనడం సరైనది కాదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. తాను ఏడాదిలో చేసింది తక్కువే.. ఇంకా చేయాల్సింది చాలా ఉందన్నారు. కేంద్ర క్యాబినెట్ విస్తరణపై నితిన్ నబిన్‌తో ఎలాంటి చర్చ జరగలేదని, దానిపై మోదీ మాత్రమే చెప్పగలరన్నారు. ఎవరు ఉంటారో..ఎవరు ఉండరో తనకు తెలీయదన్నారు.

**రేవంత్‌తో రాహుల్ జాగ్రత్తగా ఉండాలి..**

ఒక్క వార్డు మెంబర్ కూడా లేని త్రిపురలో మూడుసార్లు గెలిచామని, హర్యానాలో 2 లేదా 3 ఎమ్మెల్యేలు ఉంటే.. అక్కడా గెలుపొందామని.. తెలంగాణలో కూడా అలాగే అధికారంలోకి వస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ పార్ట్ టైం పొలిటీషియన్.. అని నితిన్ నబిన్ అన్నారని, రేవంత్ ఫుల్ టైం పొలిటీషియన్ అని నేను ఒప్పుకుంటా.. కానీ రాహుల్ ఆయనతో జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు. రాహుల్‌కు ప్రత్యామ్నాయంగా రేవంత్ తీరుందన్నారు. రాబోయే రోజుల్లో బెంగాల్ కంటే మించి పార్టీ కార్యక్రమాలు చేపడతామన్నారు. పార్టీలో పాత, కొత్త అనేది లేదు.. అదంతా ఎవరో క్రియేట్ చేస్తున్నారని కొట్టిపారేశారు.

# రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు వైపు దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 1(ప్రజాతీర్పు):**

రైతులు ఆయిల్ పామ్ పంటల సాగు వైపు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. కలెక్టర్ బుధవారం మామడ మండలం పరిమండల్ గ్రామంలో విస్తృత ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు గబ్బర్ సింగ్ చౌహాన్, బిక్కు నాయక్ చౌహాన్ లకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో అధికారులు, రైతులతో కలిసి ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ, ఆయిల్ పామ్ పంటల ద్వారా రైతులు అధిక లాభాలు పొందగలుగుతారని అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఆయిల్ పామ్ పంటలకు మంచి డిమాండ్ ఉందని, రైతులు పండించిన పంటలకు అధికారులు మార్కెట్ కల్పిస్తారని తెలిపారు. ఇప్పటికే ఆయిల్ పామ్ పంటను సాగు చేసి పంటను అమ్ముతున్న రైతులతో మాట్లాడారు. ఆయిల్ పామ్ పంటలకు మంచి లాభాలు వస్తున్నాయని రైతులు తెలిపారు. పంటను అమ్ముకునేందుకు అధికారులు మార్కెటింగ్ అవకాశం కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మరింత మంది రైతులు ఆయిల్ పామ్ పంటలను సాగు చేసేందుకు ముందుకు రావాలని అన్నారు.ఇతర పంటలతో పోల్చుకుంటే ఆయిల్ పామ్ పంటల సాగుకు నీరు కూడా తక్కువ అవసరం అవుతుంది అన్నారు. అంతర పంటగా ఇతర పంటలు సాగు చేసుకోవచ్చునన్నారు. అవసరానికి మించి ఎరువులను వాడరాదని పేర్కొన్నారు. నానో యూరియా వాడకం వైపు అడుగులు వేయాలన్నారు. అధికారులు రైతులను ఆ విధంగా ప్రోత్సహించాలని చెప్పారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న స్థానిక రైతు మాట్లాడుతూ, గ్రామానికి చెందిన ఇతర రైతుల నుంచి స్ఫూర్తిని పొంది, అధికారుల ప్రోత్సాహంతో ఆయిల్ పామ్ పంటను సాగు చేసేందుకు ముందుకు వచ్చామని తెలిపారు. ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న రైతులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారి రమణ, వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.





# ఎస్ఐఆర్ ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలి

- ఓటర్లకు బీఎల్ఓ లు సహాయం అందించాలి
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) జూలై 1**

ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఎన్యూమరేషన్ ఫారాల్లో వివరాలు పక్కాగా నింపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ కార్యక్రమాన్ని సిరిసిల్ల పట్టణంలోని 33 వార్డులో బూత్ నంబర్ 163,164, 166 కేంద్రాల పరిధిలో బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ) లు ఓటర్లకు ఇప్పటికే పంపిణీ చేసిన ఫారాలతోపాటు ప్రస్తుత పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తీసుకోవాలని సూచించారు. ఫారంలో అన్ని వివరాలు పక్కాగా నింపాలని ఆదేశించారు. అన్ని వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జులై 1.**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. బుధవారం కోరుట్ల పట్టణం కేంద్రంలో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు. ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న కలెక్టర్, అధికారులు, బీఎల్వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ హకీమ్,సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు మరియు పాల్గొన్నారు.



# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా అదుపు కలెక్టర్ శ్రీలత

**బీర్పూర్ జులై 1. ప్రజాతీర్పు**

బీర్పూర్ మండలంలోని పలు గ్రామాల్లోని ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించి అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించాలని జిల్లా అదుపు కలెక్టర్ శ్రీలత అధికారులను ఆదేశించారు. బుధవారం బీర్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో బీఎల్వోలు ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేస్తున్న విధానాన్ని జిల్లా అదుపు కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్వోలు ఓటర్లకు ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేశారు.ప్రతి ఇంటిని తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ఓటర్లకు ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని అదుపుకలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల ప్రకారం పని చేయాలని అన్నారు. ఓటర్ల నుంచి అందిన ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు కూడా ఈ ప్రక్రియలో చురుకుగా పాల్గొని సరైన సమాచారం అందించాలని కోరారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలక ప్రక్రియ అని పేర్కొన్న అదుపు కలెక్టర్ అధికారులు, బీఎల్వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ,సంబంధిత సిబ్బంది, బీఎల్వోలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సి,హెచ్, సి హాస్పిటల్లో సౌకర్యార్థం

- జనరేటర్ ఏర్పాటు చేయాలి
- వైద్య, ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జులై 1**

గార్ల..స్థానిక మండల కేంద్రం సిహెచ్సి హాస్పిటల్ కి ప్రతిరోజు రోగులు వస్తుంటారు. ఏజెన్సీ మండల రోగ బాధితులకు, లోకల్ విద్యుత్ సౌకర్యానికి ఆల్టర్నేటుగా జనరేటర్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. వర్షాకాలం నడుస్తున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు కలరా టైఫాయిడ్ మలేరియా డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలి విస్తృతమయ్యే అవకాశం ఉన్నందున. డాక్టర్లు ,సిబ్బంది సమయపాలన పాటించి అందుబాటులో ఉండాలని ప్రజలు, అఖిలపక్ష నాయకులు , కోరుతున్నారుసమయపాలన పాటించని డాక్టర్లు సిబ్బందులపై, జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ సరఫరా నిలిచి పోతే ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిహెచ్సి హాస్పటల్ కి జనరేటర్ సౌకర్యాన్ని త్వరగా ఏర్పాటు చేయాలని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యాధి బాధితులు ప్రభుత్వాన్ని కోరారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఏజెన్సీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు దాటుతుండగా వృద్ధురాలి మృతి అక్కడిక్కడే మృతి

**(కపిల్ వాగ్మారే సీఆర్ కే,ప్రజాతీర్పు బైంసా) జూలై 01**



నిర్మల్ జిల్లా కొండాపూర్ హైవే పరిధిలోని ఎల్లాపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదం జరిగింది. బంధువుల ఇంటి నుంచి స్వగ్రామానికి తిరిగి వెళ్తున్న వృద్ధురాలు చిట్యాల రాజవ్వ (60) రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.నిర్మల్ జిల్లా కొండాపూర్ హైవే పరిధిలోని ఎల్లాపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెళ్తున్న చిట్యాల రాజవ్వ (60) రోడ్డు దాటుతుండగా, వేగంగా వచ్చిన కారు ఆమెను ఢీకొట్టింది. ఈ ఘటనలో రాజవ్వ అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న ఎస్సై లింబద్రి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



# ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలి

- వెయ్యికి పైగా ఎకరాల్లో నాటేందుకు ప్రణాలికలు
- జిల్లాలో ఎరువులకు కొరత లేదు: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**ఎల్లారెడ్డిపేట, జూలై 01 ప్రతి తీర్పు ప్రతి నిధి**

దీర్ఘకాలిక ఆదాయం సమకూరే ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పంటల వైవిధ్యం, ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సదస్సులు నిర్వహించామని తెలిపారు. అలాగే రైతు వేదికలు, పీఏసీ ఎస్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘ కాలం పాటు ఆదాయం సమకూరుతుందని వివరించారు. జిల్లాకు సరిహద్దులోని సిద్దిపేట జిల్లాలో నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వచ్చిందని వెల్లడించారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారని పేర్కొన్నారు. వెయ్యిపైగా ఎకరాల్లో ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ కు వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ, డ్రిప్, మొక్కలు పంపిణీ చేసే కంపెనీలు సంయుక్తంగా ఏర్పాట్లు చేస్తున్నాయని తెలిపారు. బుధవారం జిల్లాలోని ఎల్లారెడ్డిపేట, బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో కలిపి 34 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటామని వెల్లడించారు. గొల్లపల్లిలో రైతు రాజేందర్ రెడ్డి 18 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటారాని తెలిపారు ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో దృష్ట్యా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేయాలని సూచించారు. జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టం చేశారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ యాప్ లో తమ వివరాలు నమోదు చేసుకుని కొనుగోలు చేయాలని పిలుపు నిచ్చారు. రైతు వేదికలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్ల వద్ద సహాయకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. రైతులు ఆందోళన చెందవద్దని, వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం, మండల ప్రత్యేక అధికారి అఫ్జల్ బేగం, ఉద్యానవన శాఖ అధికారి శరత్, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

# గొల్లపెల్లి మోడల్ స్కూల్లో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సదస్సుకు జగిత్యాల జిల్లా డి ఎస్ పి కె పురుషోత్తం రెడ్డి హాజరు

- విద్యార్థులకు త్రి ఆర్ ఫార్ములాను పరిచయం చేసిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మన కుమార్

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జులై 01**



యువత, విద్యార్థులు క్షణికానందం కోసం మాదకద్రవ్యాల వైపు ఆకర్షితులై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జగిత్యాల డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి పిలుపునిచ్చారు. గొల్లపెల్లి మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక మోడల్ స్కూల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూలన అవగాహన సదస్సు అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఇందులో లీడ్ ఇండియా ఫౌండేషన్, షీ టీం, మహిళా సాధికారత, సఖీ సంస్థల అధికారులు సైతం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు. ముందుగా మోడల్ స్కూల్ విద్యార్థుల తో డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జగిత్యాల డీఎస్పీ కే. పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.నేటి సమాజంలో మత్తు పదార్థాలు యువతను ఏ విధంగా నిర్వీర్యం చేస్తున్నాయో ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం సరదా కోసం మొదలయ్యే చిన్న అలవాటు, ఆ తర్వాత ప్రాణాలు తీసే డ్రగ్స్ వ్యసనంగా ఎలా మారుతుందో ఉదాహరణలతో వివరించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలు మరియు వినియోగంపై చట్టం చాలా కఠినంగా ఉంటుందని, ఎన్డీపీఎస్ చట్టం కింద బుక్కయితే బెయిల్ రావడం కూడా కష్టతరమవుతుందని, దీనివల్ల జీవితాంతం జైలు పాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఒక్కసారి పోలీస్ కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులు కావడమే కాకుండా, పాస్‌పోర్ట్, వీసాలు రాక విదేశాలకు వెళ్లే అవకాశాలు కూడా శాశ్వతంగా కోల్పోతారని విద్యార్థులను అప్రమత్తం చేశారు. మీ చుట్టుపక్కల గానీ, విద్యాసంస్థల పరిసరాల్లో గానీ ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ మత్తు పదార్థాలు, గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100, 1098 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని డీఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్న విషయాన్ని గుర్తుంచుకుని, విద్యార్థులు చదువుపైనే ఏకాగ్రత పెట్టాలని, చెడు స్నేహాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. అనంతరం లయన్స్ క్లబ్ నూతన ప్రెసిడెంట్ బొమ్మన కుమార్ మాట్లాడుతూ.తాము లయన్స్ క్లబ్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత సమాజ మార్పు కోసం చేపట్టిన మొదటి కార్యక్రమాన్ని, రేపటి భారత భాగ్యవిధాతలైన మోడల్ స్కూల్ విద్యార్థులతో ప్రారంభించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విద్యార్థులు జీవితంలో చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల రక్షణ కోసం ఆయన అనే ప్రత్యేక విధానాన్ని వివరించారు. ఎవరైనా తప్పుడు అలవాట్లను ప్రోత్సహిస్తే మొహమాటం లేకుండా నో అని తిరస్కరించాలని ఎవరైనా డ్రగ్స్ బారిన పడితే ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలని స్నేహితులను తప్పుడు మార్గంలోకి వెళ్లకుండా కాపాడుకోవాలని హితవు పలికారు. మత్తుకు బానిస కాకండి జీవితాన్ని గెలవండి అని ఆయన విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. ఈ సదస్సులో ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.మాదక ద్రవ్యాల వల్ల మానసిక, శారీరక ఆరోగ్యం ఏ విధంగా దెబ్బతింటుందో శాస్త్రీయంగా వివరించారు. లీడ్ ఇండియా కోఆర్డినేటర్ తాడూరు శ్రీనివాస్ ఆచార్య విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రసంగించారు. కార్యక్రమంలో భాగంగా డి.ఎస్.పి విద్యార్థులందరితో మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటాం అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. చివరగా స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన సిగ్నేచర్ బోర్డ్‌పై అతిథులు, విద్యార్థులు సంతకాలు చేసి తమ మద్దతును తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరజ, ఉపసర్పంచ్ బుచ్చిరెడ్డి, డి డబ్ల్యు ఓ భాస్కర్,ధర్మపురి సీఐ ఏ. రామ్ నరసింహారెడ్డి,గొల్లపెల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి, ప్రోగ్రామింగ్ చైర్మన్ చాడా సత్తయ్య, డీసీజేహెచ్ లయన్ ముసుకు కరుణాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్, కోశాధికారి సట్ట సురేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుంకరి రవి, వైద్యాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఆర్ఎస్పీ భద్రత కుదింపు.. రాజకీయ కక్షే!

- ప్రభుత్వ నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల జిల్లా జేఏసీ అధ్యక్షులు మొలుమూరి శేఖర్ హెచ్చరిక

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 1**




మాజీ ఐపీఎస్ అధికారి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు కల్పిస్తున్న భద్రతను తగ్గించడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపు చర్యేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల పెద్దపల్లి జిల్లా జేఏసీ అధ్యక్షుడు మొలుమూరి శేఖర్ తీవ్రంగా ఆరోపించారు. బుధవారం పెద్దపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కాంట్రాక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిరంతరం ప్రజల ముందుంచుతున్నందుకే ఆయనను లక్ష్యంగా చేసుకుని భద్రతను కుదించారని శేఖర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇద్దరూ కలిసి ప్రణాళికాబద్ధంగా ప్రవీణ్ కుమార్‌ను రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ అక్రమాలు, మైనింగ్ వ్యవహారాలు, ప్రజా సమస్యలపై ప్రవీణ్ కుమార్ గళమెత్తుతున్నందుకే ఈ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు.

### దూరదృష్టి గల అధికారిపై వివక్ష..

?26 సంవత్సరాల పాటు పోలీసు అధికారిగా దేశానికి విశేష సేవలందించిన ట్రాక్ రికార్డు ఆర్ఎస్పీకి ఉందన్నారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శిగా వేలాది మంది పేద విద్యార్థులను డాక్టర్లు, ఇంజినీర్లు, పైలట్లు, శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దిన దూరదృష్టి కలిగిన అధికారిగా ఆయన గుర్తింపు పొందారని కొనియాడారు. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా–ఈ వ్యవహారం, ఫోక్స్‌కాన్ కేసు వంటి అంశాల్లో ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోందని, ఈ నేపథ్యంలో ప్రజా దృష్టిని మళ్లించేందుకే ప్రవీణ్ కుమార్ భద్రతను తగ్గించే కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు.

### నిర్ణయం వెనక్కి తీసుకోకుంటే ఉద్యమమే..

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఒక ప్రముఖ నాయకుడిపై ప్రభుత్వం కావాలనే వివక్ష చూపుతోందనే భావన ప్రజల్లో బలంగా కలుగుతోందని శేఖర్ స్పష్టం చేశారు. రాజ్యాంగబద్ధంగా ఆర్ఎస్పీకి కల్పించాల్సిన భద్రతను ప్రభుత్వం వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ నిర్ణయాన్ని తక్షణమే పునఃసమీక్షించకపోతే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళనలు, ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు కల్లూరి నర్సయ్య, అరికిళ్ల ప్రసాద్, రవీందర్, నిరంజన్, మొలుమూరి వంశీ, నిఖిల్, అసంపల్లి రాకేష్, తిరుపతి, సదయ్య, సతీష్, శ్రీకాంత్, రాజేష్, పోచం, మురళి తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపెల్లి మల్లవ్వ సేవలు చిరస్మరణీయం

ప్రముఖ గాయకులు మురళీమధు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జులై 1.**

నిరంతరం సమాజ సేవకు అంకితమై అన్నదాత గా పేరుగాంచిన గొల్లపెల్లి మల్లమ్మ సేవలు చిరస్మరణీయంగా ఉంటాయని ప్రముఖ రచయిత, గాయకులు మురళి మధు అన్నారు. బుధవారం స్థానిక వర్తక సంఘం వేదిక లో గాణకోకిల కళానికేతన్ జగిత్యాల అధ్యక్షుడు గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మకు నీరాజనం కార్యక్రమంలో మల్లమ్మ చిత్ర పటానికి పులమాలలు వేసి రెండు నిముషాలు మౌనం వహించి నివాళులు అర్పించారు. గాయకులు మురళి మధు, శోభ, జూపాక తిరుపతి, పలిగిరి రాజేందర్ ఆలపించిన అమ్మ పాటలు అలరించాయి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, గాయనీ మణి శోభ, కంచి కిషన్, డాక్టర్ వాసాల శ్రీధర్, గొల్లపెల్లి రాజ్ కిషోర్, రాజ్ గోపాల్, లక్ష్మణ్ గౌడ్, రాజేంద్రప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, భాగ్యలక్ష్మి, శారద పాల్గొన్నారు.

# యూరియా యాఫ్ రద్దయేంత వరకు పోరాడుదాం

(సిపిఐ ఎంఎల్) న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) జూలై 1**



గార్ల. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూరియా కొనుగోలులో మొబైల్ యాప్ రద్దు అయ్యేంతవరకు రైతాంగం ఉద్యమించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి జి సక్రు రైతాంగానికి పిలుపునిచ్చారు. యూరియా యాఫ్ విధానాన్ని రద్దు చేయాలని పెరిగిన మందు కట్టల ధరలను తగ్గించాలని ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్కజొన్న డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొబైల్ యాప్ ద్వారా రైతులు చిక్కుల్లో పడ్డారని సిగ్నల్ లేక యూరియా కట్టల యాప్ ఓపెన్ కాక నానాయాతన పడుతున్నారని ఆయన అన్నారు,యూరియా ఎకరానికి రెండున్నర కట్టలే ఇస్తున్నారని కనీసం 10 కట్టలైన ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.మొబైల్ యాప్ ను రద్దు చేయాలని సబ్సిడీ ద్వారా మందు కట్టలను సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు, మొబైల్ యాప్ ద్వారా యూరియా కొనుగోలు రద్దు చేయాలని మొక్కజొన్న డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యేంతవరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మరియు అఖిలభారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని అవసరమైతే కలెక్టరేట్ ను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. విప్లవాభి వందనాలతో జీ సక్రు ( సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండలం కార్యదర్శి).



# ఉద్యమకారుల కోసమే భూ పోరాటం

- జూలై 2న చలో ఉప్పల్ బగాయత్‌కు భారీగా తరలిరావాలి
- టీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపు

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 1**

తెలంగాణ ఉద్యమకారుల హక్కుల సాధన కోసమే జూలై 2న ఉప్పల్ బగాయత్‌లో నిర్వహించే భూ పోరాట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలంగాణ రక్షణ సేన పెద్దపల్లి జిల్లా బాధ్యులు సలేంద్ర కొమురయ్య యాదవ్ తెలిపారు. ఉద్యమకారులందరూ భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "చలో ఉప్పల్ బగాయత్" కార్యక్రమానికి ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, నెలకు రూ.25 వేల పెన్షన్, గుర్తింపు కార్డులు, వివిధ సంక్షేమ పథకాల అమలు కోసం ఈ భూ పోరాటం చేపడుతున్నట్లు వివరించారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గత టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూ పంపిణీ పోరాటాన్ని విజయవంతం చేసేందుకు ఉద్యమకారులందరూ ఉప్పల్ బగాయత్‌కు భారీ సంఖ్యలో తరలిరావాలని సలేంద్ర కొమురయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బొంగోని శంకరయ్య గౌడ్, మల్యాల కరుణాకర్, బొంకూరి సుభాష్, దేవనంది లక్ష్మయ్య, సీహెచ్ హనుమాన్లు, కల్వల రవీందర్, గంధం శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్ జిల్లా ప్రతినిధి,జులై 01(ప్రజాతీర్పు )**

ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా వైద్యాధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ మాతా, శిశు ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని అన్ని విభాగాలను స్వయంగా పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఆసుపత్రికి సంబంధించిన రికార్డులను, రిజిస్టర్లను కలెక్టర్ పరిశీలించారు. ప్రతిరోజూ 24 గంటలూ వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు, మందులను ఉచితంగా అందించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడి, వైద్యం సరిగ్గా అందుతుందా, వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను ఆరా తీశారు. ప్రజలు ప్రసవాలు, ఇతర చికిత్సల కోసం ప్రభుత్వ ఆసుపత్రులను ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుతుందనే నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాలని, అప్పుడే ఆసుపత్రికి వచ్చేవారి సంఖ్య పెరుగుతుందని అధికారులకు వివరించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, నవజాత శిశువుల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ఈ తనిఖీలో అస్పత్రి పర్యవేక్షకులు సరోజ, అధికారులు గోపాల్ సింగ్, రమేష్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకురావాలి

పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జులై 1**

ఉపాధ్యాయలు బోధనతో వృత్తికి వన్నె తీసుకురావాలని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నా అన్నారు జగిత్యాల్ అర్బన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి ఆర్ నగర్ ఉర్దూ మీడియం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుధాకర్ గారి ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తరగతి గదిలోనే ఉందనే విషయాన్ని ఉపాధ్యాయ లోకం గుర్తెరగాలిన్నారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర బాధ్యులు ప్రభాకర్ అనుజ ప్రవీణ్ గంగయ్య షబానా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం కల్పిస్తున్న విద్య అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్ జూలై 1**



ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని దండేపల్లి మండలం ద్వారక గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న షెడ్యూల్డ్ తెగల బాలుర వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించి, మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారంతో పాటు నాణ్యమైన విద్య బోధన అందిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో చేపట్టిన వసతి గృహ నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసేలా అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో కొనసాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించి ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని బూత్ స్థాయి అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, మూత్రశాలల పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. వంటశాలను పరిశీలించి కారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలపై విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి నిర్మాణంలో ఉన్న భోజనశాల, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని సూచించారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల పరిధిలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు, బూత్ స్థాయి అధికారులు, వాలంటీర్లకు ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి దండేపల్లి మండల తహసిల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, లక్షెట్టిపేట మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితా తయారీలో ముసాయిదా జాబితా రూపకల్పన ముఖ్యమని తెలిపారు. ఆర్టికల్ 326 ప్రకారం 18 సంవత్సరాలు నిండిన ప్రతి భారతీయ పౌరుడికి ఓటు హక్కు కల్పించే విధంగా ఓటరు జాబితాలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర సవరణ ప్రక్రియలు భాగంగా 2002 సంవత్సరంలో ఓటు హక్కు కలిగిన వారి కుటుంబ సభ్యులను అనుసంధానం చేస్తూ ప్రస్తుత సవరణ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 72 శాతం అనుసంధాన ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. నూతన ఓటరు నమోదు కొరకు ఫారం 6 తో పాటు డిక్లరేషన్ తీసుకుని ఓటు నమోదు చేయవచ్చని, ఓటు తొలగింపు, 2 అంతకంటే ఎక్కువ ఎపిక్ కార్డులు కలిగిన వారు ఒకే కార్డు ఉండేలా చూడాలని తెలిపారు. ఆన్లైన్ లో సైతం ఎన్యుమరేషన్ ఫారం నింపవచ్చని తెలిపారు. ఓటర్లకు అందించిన ఎన్యుమరేషన్ ఫారం నింపేందుకు బూత్ స్థాయి ఏజెంట్లు, వాలంటీర్లు, యువత, చదువుకున్న వారు సహాయం అందించాలని, ఒకరు ఒక ఓటరు గుర్తింపు కార్డు మాత్రమే కలిగి ఉండేలా క్షేత్రస్థాయిలో అధికారులు కృషి చేయాలని తెలిపారు. మరణించిన, గ్రామం వదిలి వెళ్ళిన, 2 మించి ఓటరు కార్డులు కలిగిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు నింపిన తరువాత సేకరించి బి ఎల్ ఓ యాప్ లో డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారులు, జి.పి.ఓ. లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకుల రాజేందర్‌కు ఘన సన్మానం

**జమ్మికుంట జూలై 01 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణానికి చెందిన ఆకుల రాజేందర్ ఇటీవల బి జె పి ఓ బి సి మోర్చా జిల్లా అధ్యక్షుడి గా నియామకం అయ్యారు. బుధవారం మండల కేంద్రంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాజేందర్ ఇంకా ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి, మున్నూరు కాపు సంక్షేమ సంఘం జమ్మికుంట అర్బన్ అధ్యక్షులు ఏ బుషి శ్రీనివాస్, జిల్లా నాయకులు దాట్ల శ్రీనివాస్, ఏ బూసి సంపత్, కొలకాని రాజేందర్, పంతాటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ దరఖాస్తులను అధికారులే పూరించాలి

- గ్రామాల్లో ఎస్ఐఆర్ పై సమగ్ర పునఃశ్చరణ కార్యక్రమాలు చేపట్టాలి
- వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) జులై 01 :**



కేంద్ర ప్రభుత్వం నూతన ఓటర్ల జాబితా తయారీకి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారం పూరించడంలో గ్రామాల్లోని ఓటర్లు నానా తంటాలు పడుతున్నారని, ఎన్యుమరేషన్ ఫాం లను సంబంధిత అధికారులే పూరించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్ ఓ ప్రకటనలో కోరారు. గ్రామాల్లోని బూత్ లెవెల్ అధికారి (బిఎల్ఓ)లు ఓటర్ల ఇంటికెళ్లి ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ దరఖాస్తులు ఇచ్చి మీరే స్వయంగా పూరించి, అందజేయాలంటున్నారని, దీంతో ఈ దరఖాస్తులపై ఓటర్లు నానా సందేహాలకు గురవుతున్నారని, దరఖాస్తులు పూరించడంలో ఏమైనా తప్పులు దొర్లితే వ్యక్తి ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని, ఈ విషయమై ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫాం లోని సందేహాలను నివృత్తి చేయడానికి గ్రామాల్లో సమగ్ర పునఃశ్చరణ కార్యక్రమాలు చేపట్టాలని, లేదా సంబంధిత బిఎల్ఓ లు దరఖాస్తు పాం లను పూరించేలా జిల్లా కలెక్టర్ లు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయాలని వెంకటేష్ పేర్కొన్నారు.




# ఇల్లందులో బుక్ స్టాల్స్ పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు వినతి పి. డి. యస్. యు

## కన్నెత్తి చూడని విద్యా శాఖ అధికారులు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూలై 01**

ఇల్లందు :బుక్ స్టాల్ వ్యాపారస్తులు పాఠ్యపుస్తకాలను తమ ఇష్టానుసారంగా రేట్లు నిర్దేశించుకొని విద్యార్థుల తల్లిదండ్రులకు అధిక ధరలకు విక్రయిస్తున్న విద్యా శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని, విద్యాశాఖ అధికారులపై, బుక్ స్టాల్ వ్యాపారస్తులపై చర్యలు తీసుకోవాలని పి డి యస్ యూ నాయకులు గంగాధర గణేష్ డిమాండ్ చేశారు. పి డి యస్ యూ ఇల్లందు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లందు పట్టణంలో ఉన్న ప్రైవేటు విద్యాసంస్థలు పాఠశాల కరికులంతో ముద్రించిన పాఠ్యపుస్తకాలను రాజేష్, రమేష్, సతీష్ స్టాల్స్ లో మాత్రమే దొరుకుతాయని బుక్ స్టాల్ వ్యాపారస్తులతో కుమ్మక్కై విద్యార్థుల తల్లిదండ్రులను ఒత్తిడికి గురిచేసి అధిక ధరలకు పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్నారని అన్నారు. ఈ విద్యాశాఖ నిబంధనలకు పూర్తి విరుద్ధమని తెలిపారు. పాఠ్యపుస్తకాల మీద ఎంఆర్పి రేట్లను గుర్తించకుండా 5,000 నుండి 10,000 రూపాయల వరకు విక్రయిస్తూ ఉన్నారని అన్నారు. ఇంత బహిరంగ దోపిడీ జరుగుతున్న ప్రభుత్వం గానీ విద్యాశాఖ అధికారులు కానీ ఏమాత్రం పట్టించుకోవడంలేదని అధికారుల నిర్లక్ష్యంతో బుక్ స్టాల్ వ్యాపారస్తుల దోపిడీ మరింత పెరిగిపోతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠ్యపుస్తకాలు కొనలేక పెరిగిన ఫీజులను కట్టలేక అప్పుల పాలవుతున్నారని తెలిపారు. పేదలపై భారం తగ్గించేందుకు తాహసీల్దార్ చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని, పేద విద్యార్థులకు తల్లిదండ్రులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ నాయకులు శ్రావణి,ఆయూష్ తదితరులు పాల్గొన్నారు.




# మహబూబాబాద్ సర్కిల్ పదవి విరమణ కార్యక్రమం

**నర్సంపేట జూలై 1 ప్రజా తీర్పు**

మహబూబాబాద్ సర్కిల్ లో మీర్జా రహమతుల్లా భాయ్ జె ఏ ఓ. పదవి విరమణ కార్యక్రమం లో సభను ఉద్దేశించి మాట్లాడుతున్న టి ఈ ఈ1104 యూనియన్ డిస్కమ్ సెక్రటరీ . ఎస్ వి. రమణ రావు మాట్లాడుతూ ముందుగా మన గౌరవ సీఎండీ ప్రవేశ పెట్టిన ఒక్క నిమిషం అలోచించి పని చేసే ముందు అన్ని జాగ్రత్త లు తీసుకొని పనిచేయాలి అని కోరారు ప్రమాదాలు జరుగకుండా చూడాలి అని చెప్పారు యూనియన్ తరపున జె ఏ ఓ కి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది ఇట్టి కార్యక్రమం లో డిస్కమ్ అడిషనల్ సెక్రటరీ ఎండి. హరిఫుద్దీన్ గారు, జిల్లా అధ్యక్షులు . కె సాంబమూర్తి ఎన్. శ్రీనివాస్ రావు, లావణ్య, మరియు రవి, సుధాకర్, అయంపాషా పాల్గొన్నారు ,

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో 13 రోజుల హుండీ ఆదాయం

**(నారుకట్ల మధు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా తీర్పు) జూలై 1**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గత 13 రోజుల కాలంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు. రూ66,50,742/- నగదు రూపం లో ఆదాయంగా వచ్చినట్లు, అదే విధంగా, మిశ్రమ బంగారం 036 గ్రాములు మిశ్రమ వెండి 04 కిలోల 100 గ్రాములు వచ్చినట్లుగా తెలిపారు. ఈ హుండీ లెక్కింపు ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు, కరీంనగర్ ఏసీ ఆఫీస్ పరిశీలకులు రాజమౌళి గారు, డీఈవో భాస్కర శర్మ పర్యవేక్షణలో ర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీస్ సిబ్బందితో పాటు శివరామకృష్ణ భజన మండలి వారు పాల్గొన్నారు

# ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పం మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూలై 1**




ప్రజలతో మమేకమై సేవలు అందించే ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం రాత్రి జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న పిన్న రాజేశ్వర్ దంపతులు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ డి.ఎ.ఓ.గా పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న పుప్పాల హనుమంతరావు దంపతులను డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులతో కలిసి శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ విధులలో నిబద్ధతతో పని చేసి టైపిస్టు నుండి తహసిల్దార్ వరకు 39 సంవత్సరాలు సేవలు అందించారని తెలిపారు. డి.ఎ.ఓ. పుప్పాల హనుమంతరావు 39 సంవత్సరాల పాటు నిరంత రాయంగా సేవలు అందించడం అభినందనీ యమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగి విధులలో చేరిన రోజునే పదవీ విరమణ రోజు కూడా నిర్ణయించడం జరుగుతుందని, ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరి అని, పదవీ విరమణ పొందిన అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో వివిధ శాఖల జిల్లా అధికారులు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# శవాల సాక్షిగా దిగజారుడు రాజకీయం.. పెద్ది సుదర్శన్ రెడ్డి, అబద్ధపు ప్రచారాలు ఆపండి

**నర్సంపేట జూలై 1 ప్రజా తీర్పు**



నెక్కొండ మండలం అప్పాలరావుపేటలో జరిగిన రోడ్డు ప్రమాదం, యువకుడు సునీల్ మరణం ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది. ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సింది పోయి, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేస్తున్న హంగామా చూస్తుంటే, ఆయనకు మానవత్వం ఉందా లేదా అనిపిస్తోంది. శవాన్ని రోడ్డు మీద పెట్టి, గుంపులు కట్టి, ర్యాలీలు తీస్తూ మీరు చేస్తున్న ఈ రాద్ధాంతం మీ రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనం. ఎదుటి నాయకుడిని రాజకీయంగా ఎదిరించలేక, ఒక నిండు ప్రాణం పోయిన విషాదాన్ని కూడా తమకు అనుకూలంగా మార్చుకునేంత దిగజారిపోయారా ఈ ప్రమాదానికి, ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారితో ఎటువంటి సంబంధం లేదని తెలిసి కూడా, బురదజల్లే ప్రయత్నం చేయడం మీ అవివేకానికి పరాకాష్ట. ముఖ్యంగా, 'మట్టి దందా' అని మీరు చేస్తున్న ప్రచారం పచ్చి అబద్ధం గ్రీన్ ఫీల్డ్ పనుల కోసం అన్ని అనుమతులతో జరుగుతున్న అభివృద్ధి పనులను, మట్టి మాఫియా అని చిత్రీకరించడం మీ కుతంత్రం. ఎమ్మెల్యే సొంత ఏజెన్సీ టిప్పర్లే తిరుగుతున్నాయని అబద్ధాలు ప్రచారం చేయడం మీ దిగజారుడుతనానికి నిదర్శనం. అభివృద్ధిని ఓర్వలేక, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి మీరు పన్నుతున్న ఈ నాటకాలు ఇక సాగవు. అసలు విషయం ఏంటో నర్సంపేట ప్రజలకు బాగా తెలుసు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు చేసిన దౌర్జన్యాలు, అరాచకాలు నర్సంపేట ప్రజలు ఇంకా మర్చిపోలేదు. అప్పుడు మీరు చేసిన పనులకు ప్రజలు అప్పుడే మీకు తగిన శాస్తి చేశారు. బాధితులను ఆదుకోవడంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఎప్పుడూ ముందుంటారు, ఆ కుటుంబాన్ని తప్పకుండా ఆదుకుంటారు. కానీ, మీరు మాత్రం కేవలం రాజకీయం కోసం ఇలాంటి నీచమైన పద్ధతులను వాడుకుంటున్నారు. పదవి పోయిందని పిచ్చి పిచ్చిగా వాగుతూ, అబద్ధపు ఆరోపణలతో ప్రజల మనోభావాలతో ఆడుకోవడం మీకు తగదు. రాజకీయాలంటే ప్రజలకు సేవ చేయడం, హుందాగా ఉండటం. అది చేతకాక, ఇలాంటి చౌకబారు ట్రిక్కులు ప్లే చేస్తే, మిమ్మల్ని రాజకీయంగా భూస్థాపితం చేయడానికి నర్సంపేట ప్రజలు సిద్ధంగా ఉన్నారు. కనైనా కళ్లు తెరిచి, కనీస సంస్కారం నేర్చుకోండి. పద్ధతి మార్చుకోకపోతే, రాబోయే రోజుల్లో మీ ఉనికి కూడా లేకుండా నర్సంపేట ప్రజలే మిమ్మల్ని రాజకీయంగా కనుమరుగు చేయడం ఖాయం. సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి టీపీసీసీ సభ్యులు, నర్సంపేట నియోజకవర్గం.



# నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షల వెల్లువ

## లెంకలపల్లి శరత్ కుమార్‌కు గాండ్లకుల సంఘం ఘన సన్మానం

**జమ్మికుంట, జూలై 01 ప్రజాతీర్పు**

జమ్మికుంట పట్టణ ఆర్య వైశ్య నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన లెంకలపల్లి శరత్ కుమార్‌ను బుధవారం జమ్మికుంట గాండ్ల కుల సంఘం ఆధ్వర్యంలో శరత్ కుమార్‌కు పూలమాలలు వేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గాండ్లకుల సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ... లెంకలపల్లి శరత్ కుమార్ ఆర్య వైశ్య పట్టణ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం హర్షణీయమని, ఆయన నాయకత్వంలో ఆర్యవైశ్య సంఘం మరిన్ని సేవా కార్యక్రమాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటూ జమ్మికుంట పట్టణ అభివృద్ధికి, సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. తమపై నమ్మకంతో సన్మానించినందుకు గాండ్లకుల సంఘం నాయకులకు, సభ్యులకు శరత్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో గాండ్ల కుల అధ్యక్షుడు వెన్నంపల్లి విఠల్, మండల అధ్యక్షుడు పోతునూరి శ్రీశైలం,గాండ్ల కులస్తులు పిల్లలమర్రి రవి,సంద శ్రీనివాస్, వెన్నంపల్లి పవన్ కుమార్, వెన్నంపల్లి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.




# పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న

## మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట జూలై 1 ప్రజా తీర్పు**

నేడు నర్సంపేట స్నేహ నగర్ ముదిరాజ్ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ముదిరాజ్ ల ఇలవేల్పు పెద్దమ్మ తల్లీ బోనాలు వేడుకలను నిర్వహించగా ముఖ్య అతిథులుగా పాల్గొని పెద్దమ్మ తల్లికీ నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్న నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీరామానంద్ మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ముదిరాజ్ కుటుంబ సభ్యులపై ఎల్లవేళల ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు, ఇటీవల నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి ని కలిసిన స్నేహ నగర్ ముదిరాజ్ సంఘ బాధ్యులు పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం మరియు ఆలయం చుట్టూ పహారి గోడ నిర్మాణం చేపట్టాలని కోరగా సానుకూలంగా స్పందించిన గౌరవ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణం తోపాటు పహారి గోడ నిర్మాణం త్వరలోనే చేపడతానని ముదిరాజ్ సంఘం బాధ్యుల సమక్షంలో హామీ ఇచ్చారని శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సహకారంతో రానున్న పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవానికి ముందే ఆలయ నిర్మాణం పహారి గోడ నిర్మాణం చేపట్టి వచ్చే పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకునేందుకు పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, కౌన్సిలర్లు శ్రీరాంమోజ్ రోజారాణి, ఎలకంటి విజయ్ కుమార్, ములుకల వినోద-సాంబయ్య, పున్నం నరసింహారెడ్డి, పొన్నాల మనిష-ప్రకాష్, అస్లావత్ రమా-గోపి నాయక్, వేల్పుల శ్రీలత, చీకటి స్వరూప-ఓదెలు, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, కొలువుల వెంకటేశ్వర్లు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు మోటం రవి కుమార్, చిప్ప నాగ, నర్సంపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, స్నేహనగర్ ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు బొల్ల స్వామి, ప్రధాన కార్యదర్శి బైరబోయిన నర్సయ్య, కోశాధికారి బొమ్మెరబోయిన ప్రేమ్ కృష్ణ, బొల్ల నవీన్, మేరుగు కిరణ్, ములుకల మనీష్, ఉప్పుల షాలోమ్, బూస సాగర్, ఆనంద్, కుమార్ పాల్గొన్నారు..




# బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**ప్రజా తీర్పు, జూలై 01**

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన ద్వారకాపేట్ రోడ్ లో గల బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నర్సంపేట్ పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి గారు మరియు ట్రెజరర్ వనజ మేడం గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వనజ మేడం గారు మాట్లాడుతూ భారతరత్న అవార్డు గ్రహీత పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రిగా సేవలందించిన డాక్టర్ బిధయ్ చంద్రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలు దేశాల్లో ఈ వేడుకను జరుపుకుంటారు. ఆరోగ్య సమస్య లక్ష్యంగా ఎంచుకొని అంకితభావంతో నిస్వార్ధంగా రోగులకు సేవలు చేయడమే వైద్యుల గురుతర బాధ్యత ఆ దిశగా విద్యార్థులు బాగా చదివి వైద్య వృత్తిలో స్థిరపడి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైద్యుల వేషధారణలో స్పీచ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సిగ్నల్ పనితీరు, పోలీస్ ప్రణాళికను పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

- జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ నియంత్రణకు పట్టిష్ట ప్రణాళిక.
- ట్రాఫిక్ నియంత్రణ, పునరుద్ధరణలో సామర్థ్యంతో పనిచేస్తున్న పోలీసు సిబ్బంది
- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 1**



సూర్యాపేట జిల్లా కేంద్రంలో అనునిత్యం పెరుగుతున్న ప్రజల, వాహనాల రద్దీదృష్ట పోలీస్ శాఖ అత్యంత ప్రణాళికతో జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం ఎక్స్ రోడ్ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించడం జరిగింది. ఈరోజు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ట్రాఫిక్ సిగ్నల్స్ ల పనితీరు, పోలీస్ సిబ్బంది పనితీరును సంబంధిత అధికారులు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టీసీ డివిజనల్ మేనేజర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం లతో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రంలో వాహనాల రద్దీని పునరుద్ధరించి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడంలో భాగంగా ఆధునిక పద్ధతుల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించామని తెలిపారు, ప్రజలు వాహనదారులు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరించాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు. వాహనదారులు పాదాచారుల ప్రయాణానికి అనుకూల వాతావరణం కల్పించడంలో భాగంగా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారిని సర్దుబాటు చేయడానికి ఆపరేషన్ రోప్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం అన్నారు. నియమ నిబంధనలు పాటిస్తూ ప్రణాళిక మేరకు సిగ్నల్స్ ఏర్పాటు చేశామని వాహనదారులు, ప్రజలు మరింత అవగాహన కలిగి ఉండి సిగ్నల్స్ ను అనుసరిస్తూ ప్రయాణం చేయాలని ఇతర వాహనాలకు ఇబ్బందులు కలగకుండా ప్రయాణించాలని సూచించారు. స్థానిక వ్యాపారులు రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించవద్దని కోరారు. ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను వాహనదారులు వినియోగించుకుంటున్నారని అన్నారు. పోలీసు సిబ్బంది సామర్థ్యంతో పనిచేస్తూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పునరుద్ధరిస్తున్నారని అన్నారు. వాహనదారులు ప్రయాణ సమయంలో ముందు జాగ్రత్తలు తీసుకోవడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ట్రాన్స్పోర్ట్ వాహనాలైన ఆటోలు ఇతర పెద్ద వాహనాలు సిగ్నల్స్ వద్ద అప్రమత్తంగా నడుచుకోవాలని కోరారు. ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని జరిమానాలు చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# లెక్కల మాస్టారైన జిల్లా కలెక్టర్

- సర్కారు బడిలో తేజస్ నంద్ లాల్ పవార్ సందడి
- హుజూర్ నగర్ గర్ల్స్ హైస్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 1**



చదువుతో పాటు క్రమశిక్షణపై విద్యార్థులకు దిశానిర్దేశం ఆయన జిల్లాకు బాస్.. నిత్యం ఫైళ్లు, సమీక్షలతో బిజీగా ఉంటారు. కానీ, ఒక్కసారిగా కలెక్టర్ తన హోదాను పక్కన పెట్టి లెక్కల మేస్టార్ అవతారమెత్తారు. చేతిలో చాక్ పీస్ పట్టుకుని బ్లాక్ బోర్డుపై లెక్కలు వేస్తూ విద్యార్థులకు పాఠాలు బోధించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. బ్లాక్ బోర్డు వద్దకు వెళ్లి-పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ నేరుగా తరగతి గదిలోకి వెళ్లారు. అక్కడ విద్యార్థినులతో కాసేపు ముచ్చటించారు. చదువు ఎలా సాగుతోంది? ఉపాధ్యాయులు సరిగ్గా వస్తున్నారా? అని ఆరా తీశారు. అనంతరం తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులకు గణితంలో ఉన్న సందేహాలను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా బ్లాక్ బోర్డు దగ్గరకు వెళ్లి విద్యార్థులకు లెక్కలు బోధించారు. కష్టమైన సూత్రాలను సులభంగా ఎలా గుర్తుంచుకోవా లో వివరించారు. కలెక్టర్ స్వయంగా పాఠాలు చెబుతుంటే విద్యార్థులు ఆసక్తిగా విన్నారు. అనుమానాలు నివృత్తి. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థులు అడిగిన పలు సందేహాలను కలెక్టర్ ఓపిగ్గా నివృత్తి చేశారు. చదువుపై ఏకాగ్రత ఉంచాలి. లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడితే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చు అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా బడికి రావాలని సూచించారు. అనంతరం పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రధానోపాధ్యాయులతో చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి డివిజనల్ అధికారి శ్రీనివాసులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ

**కోరుట్ల జూలై 01 (ప్రజాతీర్పు)**

గో టు విలేజ్--40 డేస్ కార్యక్రమంలో భాగంగా మెట్టుపల్లి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, కోరుట్ల నియోజకవర్గ కోఆర్డినేటర్ చెట్టుపెల్లి లక్ష్మణ్ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్టుపల్లి మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్‌గా బరకుంట్ల పురుషోత్తం మాదిగకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "గో టు విలేజ్--40 డేస్" కార్యక్రమాన్ని విజయవంతం చేసి గ్రామస్థాయిలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మాదిగల ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కోరారు. అలాగే ఉద్యమ స్ఫూర్తితో పనిచేస్తూ మాదిగల అభ్యున్నతికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బరకుంట్ల పురుషోత్తం, చెప్పాల భూమయ్య, చెప్పాల నరేష్, చెప్పాల రఘు, చెప్పాల శంకర్, తరి రవి, బి. మదన్, బి. రాజు, పి. మోహన్, బరకుంట్ల శంకర్, సిహెచ్. నరేష్, టి. చంద్రయ్య, కె. మోహన్, సిహెచ్. కిరణ్, సిహెచ్. ధర్మేందర్‌తో పాటు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

ఆరోగ్య ప్రదాతలను గౌరవిస్తూ సన్మానాలు

**(కవ్వాల సురేందర్, ప్రజాతీర్పు, వేములవాడ) జులై 1:**



వైద్యులు ప్రాణదాతలు. అర్ధరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా వైద్య సేవలు అందజేస్తుంటారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే వైద్యులు భగవంతుడితో సమానమని భావిస్తుంటారు. ప్రముఖ డాక్టర్, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జన్మనదినం పురస్కరించుకుని ఆయన అందజేసిన విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా జూలై-1వ తేదీన డాక్టర్స్‌డేగా వ్యవహరిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని పలువురు డాక్టర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ తో పాటు పసుల శ్రీధర్ అన్నం నర్సయ్య మఠం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ ఆఫీస్ కొత్తగూడెం ధర్నాలో పాల్గొన్న డిప్యూటీ జనరల్ సెక్రటరీలు

కే వీరభద్రయ్య, ముస్కే సమ్మయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 1**

12వ వేజ్ బోర్డ్ సాధన లక్ష్యంగా జరుగుతున్న హెడ్ ఆఫీస్ కొత్తగూడెం ధర్నాలో శ్రీరాంపూర్ ఏరియా నుండి డిప్యూటీ జనరల్ సెక్రటరీలు కందికట్ల వీరభద్రయ్య మరియు ముస్కే సమ్మయలు పాల్గొని కార్మికుల ఉద్దేశించి మాట్లాడారు. 12వ వేజ్ బోర్డు అమలుకు కార్మిక వ్యతిరేక నాలుగు కోట్లకు ముడి పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. కోల్ ఇండియాలో ఎన్నికలు జరిపి 51% ఓట్లు వచ్చిన యూనియన్ తో చర్చలు జరిపి 12వ పేజీ బోర్డ్ ఇస్తామని చెప్పడం కార్మిక ద్రోహమే. ఏ సంఘానికి కూడా 51 శాతం ఓట్లు రావు కనుక ఒక కమిషన్ వేసి యాజమాన్యానికి అనుకూలంగా కార్మికులకు వేజ్ బోర్డ్ ఇచ్చు విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. వెజ్ బోర్డ్ సాధన కొరకు దేశవ్యాప్త జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటైన నేపథ్యంలో సింగరేణిలో కూడా జాతీయ సంఘాల కూటమి ఏఐటీయూసీ ఐ ఎన్ టి యు సి సిఐటియు హెచ్ఎంఎస్ సంఘాల నాయకత్వాన జరుగుతున్న పోరాటాలలో బొగ్గు గని కార్మికులు పాల్గొని వేజ్ బోర్డు సాధనకు కృషి సల్పాలని పిలుపునిస్తున్నాం. ప్రెస్ నోట్ రిలీజ్ చేసిన వారు. ముస్కే సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి.

## షాపుల ముందు చెత్త వేసిన వ్యాపారులకు జరిమానా

**మంథని, జూలై-01 (ప్రజాతీర్పు)**




మంథని మున్సిపాలిటీ పరిధిలో షాపుల ముందు రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై చెత్త వేస్తున్న వ్యాపారులపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. పారిశుధ్య విభాగం తనిఖీల్లో ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు ఉల్లంఘించిన షాపు యజమానులకు కమిషనర్ ఆదేశాల మేరకు అక్కడికక్కడే జరిమానాలు విధించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రతి వ్యాపారి తమ షాపు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి డస్ట్‌బిన్లు వినియోగించాలని కమిషనర్ ఎన్. మనోహర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.



## కొత్తపేటకు కొత్త కళ

నెరవేరిన కొత్తపేట ప్రజల చిరకాల కల సాకారం

**(నారుకట్ల మధు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా తీర్పు) జూలై 1**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం కొత్తపేట గ్రామ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్తపేట--వేములవాడ నూతన బస్ సర్వీస్ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారి ప్రత్యేక చొరవతో ప్రారంభమైంది. ఈ బస్ సర్వీస్‌తో విద్యార్థులకు విద్యాసంస్థలకు చేరుకోవడం మరింత సులభం కానుండగా, మహిళలు, వృద్ధులు, వ్యాపారులు, భక్తులు ఇకపై రవాణా ఇబ్బందులు లేకుండా వేములవాడకు చేరుకునే సౌకర్యం కలిగింది. ప్రజల సమస్యలను తెలుసుకొని వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించడమే తన లక్ష్యమని మరోసారి కార్యాచరణతో నిరూపించిన నాయకుడు ఆది శ్రీనివాస్ గారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఆయన తీసుకుంటున్న ప్రతి నిర్ణయం అభివృద్ధి దిశగా మరో ముందడుగుగా నిలుస్తోంది. కాగా నూతన బస్సు సర్వీసు మంజూరుచేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారికి ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు..



## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ

**రామడుగు, జూలై 1 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని పందికుంట గ్రామంలో మహిళా సంఘ సమాఖ్య భవన నిర్మాణానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం బుధవారం భూమిపూజ చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా మరింత బలోపేతం కావాలని, అన్ని రంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహిళా సంక్షేమం, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహిళా సంఘాలకు సొంత భవనాలు అందుబాటులోకి రావడం ద్వారా సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, స్వయం ఉపాధి కార్యకలాపాల నిర్వహణకు మరింత సౌలభ్యం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్, ఎంపీడీవో రాజేశ్వరి, తహశీల్దార్ రాజ మల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**రామడుగు, జూలై 1 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన దాసరి రాజమల్లయ్య ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ మాట్లాడుతూ, మండల ప్రజలకు పారదర్శకంగా, జాప్యం లేకుండా రెవెన్యూ సేవలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌ను కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలు, రెవెన్యూ సంబంధిత పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి స్పందించిన తహశీల్దార్ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని, ప్రతి అర్జీని పారదర్శకంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ధ్యవ అనంతరెడ్డి, వీర్ల నర్సింగరావు, నరేందర్ రెడ్డి, ఎండి మొయిజ్, అంజన్ కుమార్, కత్తి మధు, ఈశ్వర్, ఉపసర్పంచులు మనీష్, బండారి పరశురాములు, అరుణ్ భగత్, కాంగ్రెస్ నాయకులు పంజాల శ్రీనివాస్, భువన్ కుమార్, స్వామి, బాబు, పూసాల వేణు, బిట్టు, మడ్డి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక బహిరంగ వేలం

**రామడుగు, జూలై 1 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న సమయంలో స్వాధీనం చేసుకున్న ఇసుకను ఈ నెల 4వ తేదీన బహిరంగ వేలం వేయనున్నట్లు తహశీల్దారు కార్యాలయం సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. తహశీల్దారు కార్యాలయ ఆవరణలో ఉదయం 11 గంటలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. రామడుగు పోలీసులతో పాటు రెవెన్యూ శాఖ సిబ్బంది అక్రమ రవాణా సమయంలో స్వాధీనం చేసుకున్న సుమారు 25 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుకను వేలం ద్వారా విక్రయించనున్నట్లు వెల్లడించారు. వేలంలో పాల్గొనదలచిన వారు ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.1,650 ధరావత్తు సొమ్మును వేలం ప్రారంభానికి ముందే చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. వేలంలో అత్యధిక ధరకు పాట పాడిన వ్యక్తి వెంటనే మొత్తం సొమ్మును చెల్లించాల్సి ఉంటుందని, లేనిపక్షంలో ధరావత్తు సొమ్ము తిరిగి ఇవ్వబడదని స్పష్టం చేశారు. వేలం ముగిసిన అనంతరం మిగిలిన పాల్గొనేవారికి ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లిస్తారని, అత్యధిక పాటదారు చెల్లించిన ధరావత్తు సొమ్మును వేలం మొత్తంలో సర్దుబాటు చేస్తారని తెలిపారు. అవసరమైతే ఎటువంటి కారణంతోనైనా వేలాన్ని రద్దు చేసే అధికారం తహశీల్దారుకు ఉంటుందని ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల గుత్తేదారులు, ప్రజలు నిర్ణీత సమయానికి తహశీల్దారు కార్యాలయ ఆవరణలో జరిగే వేలంలో పాల్గొనాలని అధికారులు కోరారు.

## టీవీకే సర్కార్‌ను కూల్చే కుట్ర..

# ఒక్కో ఎమ్మెల్యేకు 35 కోట్ల ఆఫర్

**టీవీకే సర్కార్‌ను కూల్చే కుట్ర.. ఒక్కో ఎమ్మెల్యేకు 35 కోట్ల ఆఫర్ తమ ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడేందుకు బేరసారాలు సాగిస్తున్నారంటూ అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే బుధవారం పరస్పరం ఆరోపణాస్త్రాలు సంధించుకున్నాయి.**

- ఒక్కో ఎమ్మెల్యేకు 35 కోట్ల ఆఫర్
- టీవీకే ఫిర్యాదుపై ముగ్గురి అరెస్ట్



తమ ఎమ్మెల్యేలు ఫిరాయింపులకు పాల్పడేందుకు బేరసారాలు సాగిస్తున్నారంటూ అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే బుధవారం పరస్పరం ఆరోపణాస్త్రాలు సంధించుకున్నాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు మాజీమంత్రి వీ సెంథిల్ బాలాజీ ప్రయత్నించారంటూ టీవీకే ఆరోపించగా, ఇద్దరు డీఎంకే ఎమ్మెల్యేలను తమ వైపు తిప్పుకునేందుకు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, ఎండీఎంకే అధినేత వైకో కుట్ర పన్నారని డీఎంకే ఆరోపించింది. తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌కు వ్యతిరేకంగా విశ్వాస తీర్మానం ప్రవేశపెట్టినపుడు దానికి వ్యతిరేకంగా ఓటు వేయాలని కోరుతూ తిరునావుక్కరసు అనే వ్యక్తి తనను సంప్రదించినట్లు ఉతన్‌గరైకు చెందిన టీవీకే ఎమ్మెల్యే ఏఎన్ ఇళయరాజా చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని ముగ్గురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో తిరునావుక్కరసు అనే వ్యక్తి కూడా ఉన్నారు. టీవీకే ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టేందుకు ప్రయత్నించారని వీరిపై పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. ఇందుకు ప్రతిఫలంగా తనకు రూ. 35 కోట్లు ఇస్తానంటూ తిరునావుక్కరసు ప్రలోభపెట్టినట్లు ఇళయరాజా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇలా ఉండగా తమ పార్టీకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టి వారి చేత రాజీనామా చేయించడానికి ముఖ్యమంత్రి విజయ్ ప్రయత్నించారని ఆరోపిస్తూ డీఎంకే నిర్వాహక కార్యదర్శి ఆర్ఎస్ భారతి రాష్ట్ర గవర్నర్ ఆర్వీ అర్లేకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలు తమ పదవికి రాజీనామా చేస్తే జరిగే ఉప ఎన్నికల్లో వారి తరఫున ప్రచారం చేసి గెలిపించుకుంటానని విజయ్ మాటిచ్చారంటూ ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైకో చేసిన ప్రకటనను భారతి ఉటంకించారు.



## మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**మంథని, జూలై-01 (ప్రజాతీర్పు)**

మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే నీ కేక్ కట్ చేసి, శాలువాలతో సన్మానించి ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జూలై 01న దేశవ్యాప్తంగా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తారు. 1991 నుండి భారత ప్రభుత్వం ఈ రోజును అధికారికంగా వైద్యుల దినోత్సవంగా జరుపుతోంది. ఈ సందర్భంగా సూపరింటెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు రాత్రింబవళ్లు సేవలందిస్తున్న తోటి వైద్యులకు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఆధునిక వైద్య సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా, రోగికి ధైర్యం చెప్పే వైద్యుడి మానవీయ స్పర్శకు ప్రత్యామ్నాయం లేదని అన్నారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమనే లక్ష్యంతో సేవలందిస్తున్న ప్రతి వైద్యుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంథని పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలందరు ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకుంటూ వారి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, రానున్న రోజుల్లో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అందరు సుఖ సంతోషాలతో ఉండాలని డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్ వారు ఆసుపత్రిలోడాక్టర్స్ నీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాజేష్, వెన్నెల, ఆకాంక్ష, రవళి, హెడ్ సిస్టర్ వినయకుమారి, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



## డాక్టర్స్ డే సందర్భంగా పలువురు డాక్టర్లను సన్మానించిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**(నారుకట్ల మధు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాతీర్పు) జూలై 1**

ఆరోగ్య ప్రదాతలను గౌరవిస్తూ సన్మానాలు వైద్యులు ప్రాణదాతలు. అర్థరాత్రి, అపరాత్రి అని తేడా లేకుండా వైద్య సేవలు అందజేస్తుంటారు. విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడే వైద్యులు భగవంతుడితో సమానమని భావిస్తుంటారు. ప్రముఖ డాక్టర్, పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం డాక్టర్ బిదాన్ చంద్రరాయ్ జన్మనదినం పురస్కరించుకుని ఆయన అందజేసిన విశిష్ట వైద్య సేవలకు గుర్తింపుగా దేశవ్యాప్తంగా జూలై-1వ తేదీన డాక్టర్స్‌డేగా వ్యవహరిస్తారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని వేములవాడ పట్టణంలోని పలువురు డాక్టర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ తో పాటు పసుల శ్రీధర్ అన్నం నర్సయ్య మఠం శివకుమార్ పాల్గొన్నారు.




## గ్రామాల భద్రతకు సీసీ కెమెరాలు అనివార్యం

### హుస్నాబాద్ ఏసీపీ సదానందం

**హుస్నాబాద్ జులై 01 ప్రజాతీర్పు**

గ్రామాలలో దొంగతనాలను నివారించడానికి, అసాంఘిక కార్యకలాపాలు నిరోధించడానికి సీసీ కెమెరాలు అనివార్యమని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ చేపట్టిన సిద్దిపేట సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం హుస్నాబాద్ పరిధిలోని 3 గ్రామాలు గాంధీనగర్, మాలపల్లి, మడద లలో మొత్తం 36 నూతన సీసీ కెమెరాలను ఏసీపీ సదానందం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐ కొంద్రు శ్రీను, ఎస్ ఐ లక్ష్మా రెడ్డి సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు పంచాయతీ సెక్రటరీలు,పాలక వర్గం, గ్రామస్తులు హాజరయ్యారు. కాగా గాంధీనగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సోలార్ సీసీ కెమెరాలు, మాలపల్లి లో 10 సోలార్ కెమెరాలు, రామవరం లో 10 సీసీ కెమెరాలు మరియు మడద గ్రామంలో ఏర్పాటు చేసిన 10 సీసీ కెమెరాలను ఏసీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు “మూడో కన్ను”లా పనిచేస్తాయని, నేరస్తులను గుర్తించి పట్టుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ “సురక్ష నేత్ర” కార్యక్రమం ద్వారా కాలనీలు, ప్రధాన కూడళ్లు మరియు గ్రామాల్లో నిరంతర నిఘా కొనసాగించబడుతుందని అన్నారు. ఆయా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని ప్రజలకు ఏసీపీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.




## జీఎస్టీ వసూళ్లు రూ.1.95 లక్షల కోట్లు

గత నెల జూన్‌లో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు రూ.1.95 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. గతంతో పోల్చితే 14 శాతం పెరిగాయని బుధవారం విడుదలైన ప్రభుత్వ గణాంకాల్లో తేలింది. ఈ ఏడాది మే నెలలో రూ.1.94 లక్షల కోట్లుగా ఉంటే.. నిరుడు జూన్‌లో రూ.1.71 లక్షల కోట్లు ఉన్నాయి. ఇదిలావుంటే రూ.25,000 ధరకు దిగువన ఉన్న స్మార్ట్‌ఫోన్లపై జీఎస్టీని 5 శాతానికి తగ్గించాలన్న డిమాండ్లు వ్యక్తమవుతున్నాయి.

# స్టాక్ మార్కెట్లలో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్.. ఇవాళ లాభాల్లో క్లోజ్

స్టాక్ మార్కెట్లలో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్.. ఇవాళ లాభాల్లో క్లోజ్ కాశీఎని మీఘతీనవ్ం । దేశీయ స్టాక్ మార్కెట్ (కాశీఎని మీఘతీనవ్) సూచీల్లో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి మిశ్రమ సంకేతాలు, క్రూడాయిల్ (జతీబఎవ నాఅశ్రీ) ధరలు తగ్గుముఖం పట్టడంతో మన మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ముఖ్యంగా ఎఫ్‌ఎంసీజీ, రియల్టీ, బ్యాంక్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దాంతో స్టాక్ మార్కెట్‌లో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడినట్లయ్యింది.



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల్లో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి మిశ్రమ సంకేతాలు, క్రూడాయిల్ (జతీబఎవ నాఅశ్రీ) ధరలు తగ్గుముఖం పట్టడంతో మన మార్కెట్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ముఖ్యంగా ఎఫ్‌ఎంసీజీ, రియల్టీ, బ్యాంక్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు సూచీలకు కలిసొచ్చింది. దాంతో స్టాక్ మార్కెట్‌లో రెండు రోజుల వరుస నష్టాలకు బ్రేక్ పడినట్లయ్యింది. సెన్సెక్స్ 443



పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 140 పాయింట్లు లాభపడింది. సెన్సెక్స్ ఉదయం 76,545.21 పాయింట్లు (క్రితం ముగింపు 76,478.67) వద్ద స్వల్ప లాభాలతో ప్రారంభమైంది. రోజంతా సూచీలు లాభాల్లోనే కదలాడాయి. ఇంట్రాడేలో 77,110.08 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి సెన్సెక్స్ 443.97 లాభంతో 76,922.64 వద్ద ముగిసింది. నిఫ్టీ 140.10 పాయింట్ల లాభంతో 24,005.85 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నెల్, ఏషియన్ పెయింట్స్, హిందూస్థాన్ యూనిలీవర్, మహీంద్రా అండ్ మహీంద్రా, అదానీ పోర్ట్స్ షేర్లు లాభపడ్డాయి. హెచ్‌సీఎల్, టెక్ మహీంద్రా, టీసీఎస్, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఎల్ అండ్ టీ షేర్లు నష్టాలు చవిచూశాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 95.23 ఉంది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.34 డాలర్లుగా ఉండగా.. బంగారం ఔన్సు 3,987 డాలర్ల వద్ద కొనసాగుతోంది.



## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లో ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

**నర్సంపేట, జూలై 01, ప్రజా తీర్పు ప్రతినిధి:**

బాలాజీ విద్యాసంస్థల్లో భాగమైన ద్వారకాపేట్ రోడ్ లో గల బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ నర్సంపేట్ పాఠశాలలో నేషనల్ డాక్టర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి మరియు ట్రెజరర్ వనజహాజరయ్యారు. ఈ సందర్భంగా వనజ మాట్లాడుతూ భారతరత్న అవార్డు గ్రహీత పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రిగాసేవలందించిన డాక్టర్ బిధయ్ చంద్రాయ్ జన్మదినాన్నిపురస్కరించుకొని పలు దేశాల్లో ఈ వేడుకను జరుపుకుంటారు. ఆరోగ్య సమస్య లక్ష్యంగా ఎంచుకొని అంకితభావంతో నిస్వార్థంగా రోగులకు సేవలు చేయడమే వైద్యుల గురుతర బాధ్యత ఆ దిశగా విద్యార్థులు బాగా చదివి వైద్య వృత్తిలో స్థిరపడి పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వైద్యుల వేషధారణలో స్పీచ్ లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్‌ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ధర్మారం మండల ఉప సర్పంచ్ ల ఫోరం గౌరవ అధ్యక్షులుగా ధర్మారం ఉపసర్పంచ్ ఎలిగేటి మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నిక..

### అధ్యక్షులుగా కటికేనపల్లి ఉపసర్పంచ్ బోనగిరి అజయ్

**(జంగ మహేందర్ ప్రజా తీర్పు ప్రతినిధి) ధర్మారం జూలై 1**

ధర్మారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మండల ఉప సర్పంచ్ ల పోరం కమిటీని ఉపసర్పంచ్ లందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ గౌరవ అధ్యక్షులు ధర్మారం ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం అధ్యక్షుడు గా కటికేనపల్లి ఉపసర్పంచ్ బోనగిరి అజయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శులు గా కత్తెర లచ్చయ్య, తాడ్వాయి ప్రమోద్ రెడ్డి ఉపాధ్యక్షులు సంకరి నర్సింగం, తమ్మినేని రాజయ్య కోశాధికారి మోట పలుకుల సత్యనారాయణ ప్రచార కార్యదర్శులు కొల తిరుపతి,బెజ్జంకి యమున –రాజేందర్ ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ధర్మారం మండల ఉప సర్పంచ్ లు పాల్గొన్నారు

# పోటెత్తిన అమెరికా ఎల్ పీజీ

- గల్ఫ్ వార్ నేపథ్యంలో భారత్‌కు భారీగా వంటగ్యాస్ దిగుమతులు
- గత 4 నెలల్లో దేశంలోకి 2.2 మిలియన్ టన్నుల ఎల్‌పీజీని దింపిన అగ్రరాజ్యం
- పశ్చిమాసియా సంక్షోభాన్ని తెలివిగా క్యాష్ చేసుకుంటున్న ట్రంప్ పరివార్
- మిడిల్ ఈస్ట్ ధరలతో పోల్చితే అధికంగానే చెల్లిస్తున్న మోదీ సర్కార్



భారత్‌కు అమెరికా వంటగ్యాస్ పోటెత్తుతున్నది. పశ్చిమాసియా సంక్షోభం మొదలైన దగ్గర్నుంచి దేశంలోకి 2.2 మిలియన్ టన్నులకుపైగా ఎల్‌పీజీని అగ్రరాజ్యం దింపింది. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాల్లో ఉత్పత్తి, అక్కడ్నుంచి సరఫరా రెండింటికీ అంతరాయం ఏర్పడిన నేపథ్యంలో ట్రంప్ సర్కార్ ఈ దిగుమతులకు గట్టిగానే వసూలు చేస్తున్నది. భారత్‌లోకి అమెరికా నుంచి వంటగ్యాస్ (ఎల్‌పీజీ) పెద్ద ఎత్తున దిగుమతి అవుతున్నది. దీంతో ఇప్పుడు దేశీయ ఎల్‌పీజీ దిగుమతుల్లో అగ్రరాజ్యం వాటానే ఎక్కువగా ఉన్నది. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో మనకొచ్చే వంట గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో రిటైల్ మార్కెట్‌లో ధరల పెంపు, ఇతరత్రా ఆంక్షల్ని విధించిన సంగతీ విదితమే. ఈ నేపథ్యంలోనే ఎల్‌పీజీ దిగుమతులను తీవ్రతరం చేసిన కేంద్రం.. అమెరికా నుంచి అధిక ధరలైనా పెద్ద ఎత్తున కొంటున్నది. ఈ మేరకు గ్లోబల్ ట్రేడ్, షిప్పింగ్‌కు సంబంధించి రియల్-టైమ్ ట్రాకింగ్, మార్కెట్ ఇంటెలిజెన్స్ సేవల్ని అందించే డాటా, అనలిటిక్స్ కంపెనీ కెప్లర్ తెలియజేసింది. కాగా, అమెరికా, ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధంతో గల్ఫ్ దేశాల్లో ముడి చమురు, సహజ వాయువుల ఉత్పత్తికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. ఇక కీలకమైన హెర్మూజ్ జలసంధి ఇప్పటికీ పూర్తిగా తెరుచుకోకపోవడంతో భారత్‌కు ఇంధన కష్టాలు కొనసాగుతున్నాయి. అయితే మునుపటితో పోల్చితే హెర్మూజ్‌లో పరిస్థితులు కొంతవరకు అనుకూలంగా ఉండటంతో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడాయిల్ రేట్లు తగ్గుతున్నాయి. ఇది భారత్‌కు ఒకింత ఊరటగానే చెప్పుకోవచ్చు. కానీ దేశీయ డిమాండ్ దృష్ట్యా ధర ఎక్కువైనా, దూరం పెరిగినా.. ఎల్‌పీజీ దిగుమతులకు అమెరికానే దిక్కవుతున్నదని మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. గల్ఫ్ సరఫరాలో సాధారణ పరిస్థితులు నెలకొన్నా.. భారతీయ రిఫైనరీలు అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వల్ల అక్కడి నుంచే ఇక్కడికి మరికొంతకాలం ఎల్‌పీజీ రావచ్చని అంటున్నారు.

### ఇదీ సంగతి..

దేశీయ వంటగ్యాస్ అవసరాల్లో సుమారు 65 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో దాదాపు 90 శాతం పశ్చిమాసియా దేశాల నుంచే వస్తుంది. అందులో యూఏఈ, సౌదీ అరేబియాలదే మెజారిటీ వాటా. అయితే యుద్ధం మొదలు (ఫిబ్రవరి 28) సీన్ మారిపోయింది. ఇప్పుడు అమెరికా నుంచే భారత్‌కు ఎక్కువగా వస్తున్నది. మార్చి 1 నుంచి ఇప్పటిదాకా అమెరికా నుంచి భారత్‌కు గరిష్ఠంగా 2.2 మిలియన్ టన్నులకుపైగా వంటగ్యాస్ దిగుమతైంది. అలాగే యూఏఈ నుంచి 6,13,041 టన్నులు, సౌదీ అరేబియా నుంచి 4,12,577 టన్నుల ఎల్‌పీజీ వచ్చింది.

### రికార్డు స్థాయిలో క్రూడ్ దిగుమతి

పశ్చిమాసియాలో భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు కొనసాగుతున్నా.. గత నెలలో దేశంలోకి రికార్డు స్థాయిలో ముడి చమురు దిగుమతైంది. జూన్‌లో రోజుకు 4.93 మిలియన్ బారెళ్లు వచ్చిందని ఎనర్జీ ఇంటెలిజెన్స్ సంస్థ కెప్లర్ గణాంకాలు చెప్తున్నాయి. రష్యా నుంచి దిగుమతులు పెరుగగా.. దాదాపు రోజుకు 2.6 మిలియన్ బ్యారెళ్లుగా నమోదైనట్టు సమాచారం. దీంతో భారత్‌కు అత్యంత ఎక్కువగా చమురును సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యానే మళ్లీ అగ్రస్థానంలో నిలిచింది. జూన్‌లో దేశంలోకి దిగుమతైన ముడి చమురులో సగానికిపైగా రష్యా నుంచే వచ్చింది మరి. అంతకుముందు నెల మేలో మొత్తం దిగుమతుల్లో 36.5 శాతంగానే ఉన్నాయి. అప్పుడు రష్యా నుంచి రోజుకు 2.13 మిలియన్ బ్యారెళ్లు దిగుమతయ్యాయి. కాగా, 2022-23 నుంచి భారత్‌కు ముడి చమురు రష్యా నుంచే ఎక్కువగా వస్తున్నది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో మెజారిటీ యూరోపియన్ దేశాలు రష్యా నుంచి క్రూడ్ ను కొనడం ఆపేశాయి. దీంతో రష్యా తక్కువ ధరలకే అమ్మగా.. భారతీయ రిఫైనరీలు భారీగా కొనుగోలు చేశాయి. అయితే అమెరికా ఆంక్షలతో తగ్గుముఖం పట్టినా.. మిడిల్ ఈస్ట్ ఉద్రిక్తతల దృష్ట్యా మళ్లీ పెరిగాయి. గల్ఫ్ దేశాల నుంచి గత 4 నెలలుగా భారత్‌కు వంటగ్యాస్ సరఫరాలో తీవ్ర ఆటంకం ఏర్పడుతున్నది. ఈ నేపథ్యంలో దేశానికి ఎల్‌పీజీ సైప్లెలో అమెరికా అగ్రస్థానంలో నిలుస్తున్నది.

